తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
సోమవారం
02 డిసెంబర్ 2024
పేజీలు : 08
Follow :

# బెల్ట్ జోరు..ప్రజలు బేజారు..!






- విచ్ఛిన్నమవుతున్న పేద కుటుంబాలు
- జోరుగా సాగుతున్న మద్యం దాందా
- పట్టించుకోనని అధికారులు

**మొగుడంపల్లి, డిసెంబర్ 01 (జనంసాక్షి):** జహీరాబాద్ నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండలంలో మద్యం ఎరులై పారుతుంది. మద్యం దుకాణాల యజమానులే బెల్ట్ దందాకు తెర లేపారు. అధిక లాభాలు గడించేందుకు బెల్టు షాపుల నిర్వాహకులతో ఒప్పందం చేసుకొని అడ్డదారులు తొక్కుతున్నారు. మొగుడంపల్లి మండల ఆయా గ్రామాలలో 19 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ప్రతి గ్రామంలో సుమారు 4,5 బెల్ట్ దుకాణాలు ఉదయం 6 నుంచి రాత్రి 12 వరకు మద్యం అమ్ముతున్నాట్లు సమాచారం. ఒక్క మండలంలో దాదాపు 40 నుండి 50 కి పైగా బెల్టు దుకాణాలు పుట్టగొడుగుల వెలిశాయి.

**మద్యం షాప్ యజమానులు కొమ్మకై**

వైన్స్ యజమానులు మండలంలోని ఒక్కొక్కరు కొన్ని గ్రామాల చొప్పున పంచుకొని బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తున్నారు. బెల్ట్ షాపులకు అధిక ధరలకు మద్యం అమ్మకాలు చేస్తూ కొన్ని లక్షల రూపాయలు దోచుకుంటున్నారు. ప్రభుత్వం బెల్ట్ షాపులు ఎత్తేస్తామని చెప్పిన ఎక్సైజ్ అధికారులు మామూలు తీసుకుంటూ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెలువెత్తుతున్నాయి. 10లో..



## రాష్ట్ర క్రీడా పోటీలలో సత్త చాటిన ఖిల్లా విద్యార్థి

**ఖిల్లా ఘనపురం డిసెంబర్ 1 (జనంసాక్షి)**

ఖిల్లా ఘనపురం పదోవ తెలంగాణ రాష్ట్ర సబ్ జూనియన్ పోటీలు శ్రీ ఉషోదయ పాఠశాలలో నిర్వహించడం జరిగింది. పోటీలలో ఖిల్లా ఘనపురం గ్రామానికి చెందిన ఎరుకలి మహేష్ 50 మీటర్ల పరుగు పందెంలో 8.5 సెకండ్స్‌లో గమ్యాన్ని చేరుకొని తనా సత్తని చాటాడు రాష్ట్ర స్థాయిలో రెండొవ స్థానం కైవసం చేసుకున్న ఎరుకలి మహేష్‌ను పలువురు స్పోర్ట్స్ అధికారులు అభినదించారు. రాష్ట్ర స్థాయిలో తనా ప్రతిభా కనబర్చిన మహేష్‌ను మండల ప్రజలు హర్షం వేక్తం చేస్తున్నారు. మహేష్ వెంట యాదయ్య, దేవేందర్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి సత్తా చాటుతాం

### బిజెపి మండల అధ్యక్షుడు గజ్జె వెంకటయ్య గౌడ్




**చారకొండ, డిసెంబరు 1 (జనంసాక్షి)**

రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి సత్తా చాటుతామని బీజేపీ మండల అధ్యక్షుడు గజ్జ వెంకటయ్యగౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని చంద్రాయన్ పల్లి లో బీజేపీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఇంటింటికి తీసుకెళ్తామని అన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించి అభివృద్ధి చేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేఖ విధనాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగడతామని అన్నారు. 10లో..

## మా పిల్లలని హాస్టల్లో చేర్పించింది రూంలు శుభ్రం చేయడానికా..?

- కొత్త మెనూ వచ్చిన అమలు చేయకపోవడం ఏమిటి..!
- సందర్శనకు కరువైన జిల్లా యంత్రాంగం
- విద్యార్థుల తల్లిదండ్రుల ఆవేదన

10లో..





**కౌడిపల్లి డిసెంబర్ 1 (జనంసాక్షి)**

మెదక్ జిల్లా కౌడిపల్లి సమీకృత సంక్షేమ బాలికల వసతి గృహంలో ఆదివారం విద్యార్థులకు సెలవు దినం కావడంతో విద్యార్థుల తల్లిదండ్రులు తల్లిదండ్రులకు దూరంగా హాస్టల్లో ఉన్న తమ పిల్లలకి ఇష్టమైన వంటకాలు తయారు చేసుకుని హాస్టల్‌కి వస్తుంటారు. తల్లిదండ్రులు వచ్చేసరికి చదువుకోవాల్సిన తమ పిల్లలని హాస్టల్లో రూములు శుభ్రం చేయించడం ఏంటని నిలదీశారు. మా గ్రామాల్లో మా పిల్లలు చదువుకోవడానికి విద్యాలయాలు సరిగా లేకనే మ నుండి దూరంగా హాస్టల్స్ లో చేర్పించి చదివిస్తున్నాం. రేపటి రోజున మా పిల్లల బంగారు భవిష్యత్తు బాగుండాలంటే అది కేవలం చదువుతూనే సాధ్యమని మేము హాస్టల్లో చేర్పించి పిల్లలని చదివించే క్రమంలో ఇక్కడున్న వార్డెన్ నర్సమ్మ మా పిల్లలతో రూముల శుభ్రం చేయించడం ఏంటని మండిపడ్డారు. అలాగే విద్యార్థులకు పెట్టాల్సిన ఆహారంలో నాణ్యత లేదని అన్నారు. వార్డెన్ నర్సమ్మ యొక్క పనితీరు విద్యార్థినులకు ఇబ్బందికరంగా మారింది ఎందుకంటే పిల్లలకు ఆహారం మెనూ ప్రకారం పెట్టకపోవడం విద్యార్థినులకు రావలసిన అరటి పండ్లు గుడ్లు ఈవినింగ్ స్నాక్స్ సరిగా ఇవ్వకపోవడం వంటివి చేస్తున్నారు అని విద్యార్థినులు వాపోయారు.



## కడవేర్గు వంతెన నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### సీపీఐ ఆధ్వర్యంలో బ్రిడ్జి నిర్మాణ పనుల పరిశీలన




**చేర్యాల డిసెంబర్ 01 (జనంసాక్షి):**

చేర్యాల మండలం కడవేరుగు గ్రామంలో నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందే అశోక్ డిమాండ్ చేశారు. సీపీఐ నాయకులు వంతెన నిర్మాణ పనులను, సామగ్రిలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ.. గత పది సంవత్సరాల నుంచి సీపీఐ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు, నిరసనలు, వినతి పత్రాలు, ధర్నాలు నిర్వహించి వంతెన సాధించుకున్నామన్నారు. బ్రిడ్జి నిర్మాణానికి సుమారు 2 కోట్ల 70 లక్షల నిధులు కేటాయిం చారని, ఆ నిధులను దండుకునేందుకు కాంట్రాక్టర్, సుపర్వైజర్‌లు కుమ్మక్కై నాసిరకం సిమెంటు, కంకర, ఇసుక, కంకర పొడి వాడుతున్నారని ఇలా వాడితే కొద్ధి కాలానికే పగుళ్లు వచ్చే ప్రమాదం ఉంటుందన్నారు. 10లో..

## పశు వైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి జీవీ రమేష్
- జాతీయ సేవా పథకంలో భాగంగా పశు వైద్య శిబిరాలు



**కల్వకుర్తి రూరల్ డిసెంబర్ 1 (జనంసాక్షి):**

పశు వైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి జీవి రమేష్ కోరారు.పీవీ నరసింహారావు పశు వైద్య విశ్వ విద్యాలయం, పశు వైద్య కళాశాల రాజేంద్రనగర్,పశు వైద్య,పశు సంవర్ధక శాఖ,విజయ డెయిరీల ఆధ్వర్యంలో ఆదివారం కల్వకుర్తి మండలంలోని యంగంపల్లి, కుర్మిద్ద గ్రామాలలో పశు వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పశు వైద్య కళాశాల అసోసియేట్ డీన్ డా"ఉదయ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు వైద్య శిబిరాల్లో పాడి రైతులు ఎదకు రాని పశువులకు,చూడి నిలవని పశువులకు,గర్భకోశ వ్యాధులు ఉన్న పశువులకు, దీర్ఘకాల వ్యాధులు ఉన్న పశు వులకు శస్త్ర చికిత్సలతో పాటు 10లో..



## మల్గి..మల్లన్న జాతర గోడపత్రిక ఆవిష్కరణ..!

**న్యాల్ కల్, డిసెంబర్ 01, (జనం సాక్షి) :**
తెలంగాణ - కర్ణాటక సరిహద్దు, మండలంలోని “మల్గి మల్లన్న బోనాల “జాతరొస్తవ వేడుకల గోడ పత్రికను ఆవిష్కరించారు. ఆదివారం ఆలయ కమిటీ అధ్యక్షుడు జడ్గొండ మారుతి అధ్యక్షతన జాతరొస్తవ కమిటీ కార్యవర్గం సమావేశమై ఆవిష్కరించారు. ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ ఏడాది సైతం ఈ నెల 7నుండి 15వ తేదీ, తొమ్మిది రోజుల పాటు జాతర ఉత్సవాలు కొనసాగుతున్నట్లు అధ్యక్షుడు తెలిపారు. జాతర ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి వచ్చి శ్రీ మల్లన్న జాతర ఉత్సవ వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ కార్యవర్గం, భక్తులు.. శివానంద శ్రీపతి, రాజు, సిద్ధారెడ్డి, విట్టల్, అర్జున్, భీమన్న, విట్టల్, కంటెప్ప, గుండప్ప, కిషన్ రెడ్డి, సంజీవరెడ్డి, మాణిక్, సంజు, శంకర్, మారుతి, సాయి, సునీల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామికి లక్ష పుష్పార్చన

### మహా రుద్ర పారాయణం

**టేక్మాల్ డిసెంబర్ 1 (జనంసాక్షి)**
శ్రీశ్రీశ్రీ మదనానంద సరస్వతీ స్వామి వారు మరియు శ్రీశ్రీశ్రీ బ్రహ్మానంద సరస్వతీ స్వామి వారు జన్మించి నడయాడిన పుణ్యభూమి టేక్మాల్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతీ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఆదివారం మహారుద్ర పారాయణము, లక్ష పుష్పార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సుమారు 200 మంది అర్చకులచే మహా రుద్ర పారాయణం కొనసాగింది. మహిళలు పురుషులు లక్ష పుష్పార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. టేక్మా గ్రామం పురవీధుల్లో స్వామివారి విగ్రహం పల్లకి ఊరేగింపు కొనసాగింది. భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాన్ని కొనసాగించారు, అనంతరం అన్న వితరణ కార్యక్రమంలో భక్తులు ప్రసాదాన్ని స్వీకరించారు.



## వైభవంగా ముగిసిన కార్తీక మాస దీపోత్సవం

**చేర్యాల డిసెంబర్ 01 (జనంసాక్షి):**
గత నెలరోజులుగా ప్రతీ సాయంత్రం ఆకాశ దీపం ధ్వజ స్తంభం చుట్టూ గుడి అంతా దీపాలతో కార్తీక పురాణంతో శ్రీమన్నారయుడిని సేవించుకున్న చేర్యాల భక్తులు ఆదివారం నీటిలో దీపాలను వదిలి జల దీపోత్సవంతో కార్తీక మాసానికి శుభం పలికారని, ఈ నెల రోజుల్లో తులసి కళ్యాణం కార్తీక పౌర్ణమి నిత్యం వివిధ రకాల ప్రసాదాలతో పాటు సనాతన వైదిక ధార్మిక ఆచార సంప్రదాయాలు మానవ విలువలపై రోజు ప్రవచనాలు భక్తి మార్గాలతో స్వామిని దర్శించుకున్నారని రాజు స్వామీ తెలిపారు. ఈ నెల రోజుల దీపోత్సవంలో లక్ష్మీ, హారిన, పద్మ, సరోజని, కళావతి, తదితరులు పాల్గొన్నారు.

# ఖిల్లాలో ఘనంగా వ్యాస రచన పోటీలు

**ఖిల్లా ఘనపురం డిసెంబర్ 1 (జనంసాక్షి)**
ఖిల్లా ఘనపురం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు సందర్భంగా ఆదివారం స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి జయశంకర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగింది. వ్యాస రచన పోటీలలో విద్యార్థులకు ,తెలంగాణ ప్రభుత్వం సంవత్సర కాలంలో చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలు ,అభివృద్ధి పథకాలు చేపట్టి తెలంగాణను దేశంలో ఆదర్శవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దుటలో ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ఆయన మంత్రివర్గం చేసిన అభివృద్ధి



పనులకు నిదర్శనంగా ఈ పోటీలను నిర్వహించడం జరిగింది. మండల పరిధిలోని వివిధ ఉన్నత పాఠశాలలో నుండి 25 మంది విద్యార్థులు ఈ వ్యాసరచన పోటీలు పాల్గొన్నారు. ఈ పోటీలలో మొదటి బహుమతి ఎం.పూజ, జాడ్, పిఎచ్ఎస్ మామిడి మాడ, రెండో బహుమతి పూజిత జాడ్పిఎచ్ఎస్ సోలిపూర్, మూడవ బహుమతి మహమ్మది, జాడ్పిఎచ్ఎస్, గర్ల్స్ ఘనపూర్ పొందడం జరిగింది. వీరికి మండల విద్యాశాఖ అధికారి జయశంకర్ బహుమతులను అందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్ కుమార్, శ్రీనివాసులు, నాగలక్ష్మి ఎంఆర్సి, సిబ్బంది రాములు ,తిరుపతయ్య, వెంకటేష్ ,పవన్ ,పార్వతమ్మ, ఆర్జున్,తదితరులు పాల్గొన్నారు.

## ఖిల్లా ఘనప సముద్రం భూ బాధితులకు ఎకరాకు 18 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి

### బిజేపి మండల అధ్యక్షులు బుచ్చి బాబు గౌడ్

**ఖిల్లా ఘనపురం డిసెంబర్ 1(జనంసాక్షి)**
ఖిల్లా ఘనపురం లగచర్ల గ్రామంలో భూమి కోల్పోయిన రైతులకు రాష్ట్రములోనే ఎక్కడ ఇవ్వని విధంగా అక్కడ అత్యధికంగా భూనిర్వాసితులకు నష్టపరిహారం ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఖిల్లా ఘనప సముద్రం చెరువులో భూమిని కోల్పోతున్న రైతులకు కూడా లాగచర్ల లో ఇవ్వనున్న భూ నష్ట పరిహారం ఇక్కడి వారికి కూడా ఇవ్వాలని స్థానిక బి జే పి మండల అధ్యక్షులు బుచ్చి బాబు గౌడ్ ఆదివారం తనా నివాసంలో



ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అన్నారు. ఘనప సముద్రం రిజర్వాయర్లో భూములు కోల్పోతున్న చిన్న సన్న కారు రైతు లు జీవనోపాధి కోల్పోతున్నారు వీరి పై కొన్ని వందల కుటుంబాలు బ్రతుకూతున్నాయి అని కావున మా ఘనప సముద్రం రిజార్వాయర్ లో భూములు కోల్పోతున్నరైతులకు కూడా రాష్ట్ర ప్రభుత్వం లగచర్ల గ్రామం లో రైతులకు నష్ట పరిహారం ఇచ్చిన విధంగా అంటే ఒక ఎకర భూమికి 18 లక్ష ల రూపాయలు భార్య భర్త ఒక జంట కు రెండు పడకల గదుల ఇల్లు భూమిలో బోరు ఉన్న చెట్లున్న వాటి ధర , ఒక ఎకరాకు 150 గజాల ప్లాటు ఇవ్వడం జరుగుతుంది. కావున ఇక్కడ కూడా మా ఘనపురం రైతు ల కు ఇవ్వాలని మండల భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని బుచ్చిబాబు గౌడ్ అన్నారు,



## తెలంగాణ యూత్ సదస్సు గోడపత్రిక విడుదల

**గద్వాల నడిగడ్డ, డిసెంబర్ 1 (జనంసాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ తాలూకా శాంతి నగర్ పట్టణంలో ఆదివారము ఈనెల 3న జరిగే తెలంగాణ యూత్ సదస్సు గోడ పత్రికను టీజేఎస్ నాయకులు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వాదులు, యూత్, మేధావులు అత్యధిక సంఖ్యలో పాల్గొని సదస్సు జయప్రదం చేయాలని అలంపూర్ తాలూకా టీజేఎస్ ఇన్చార్జ్ రామ్మోహన్ అన్నారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ తాలూకా టిజెస్ ఇన్చార్జి రామోహన్తో పాటు జోగులాంబ గద్వాల జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కె.మధు, జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి ఎం.డి. మహబూబ్ బాషా టీజేస్ నాయకులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు ఎమ్మెల్యే ఆర్థిక సాయం

**బిజినేపల్లి డిసెంబర్ 1 (జనంసాక్షి)**
మండలంలోని శా యిని పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బోయ యాదయ్య కొన్ని నెల క్రితం కుటుంబ కలహాలతో ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి ఆదివారం క్యాంపు కార్యాలయంలో తల్లి బోయ రాములమ్మ ను పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు కుటుంబానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. పిల్లలు క్షణిక ఆవేశంతో తప్పుడు నిర్ణయాలు తీసుకొని మరణిస్తున్నారని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు పిల్లలను తల్లిదండ్రులు పెంచి పెద్ద చేస్తే చేతికొచ్చాక దూరం కావడం తల్లిదండ్రులు ఎంత బాధ పడతారో అర్థం చేసుకోవాలని బాధపడుతూ విచారం వ్యక్తం చేశారు. ఏవైనా సమస్యలు వస్తే స్నేహితులతో తల్లిదండ్రులతో, మనకు నచ్చిన వాళ్ళతో ఆ సమస్యను పంచుకొని పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే అన్నారు మనుషులుగా పుట్టిన మనం ఏదో ఒక రోజు ఈ మట్టిలో కలవాల్సిందే ,బలవంతంగా మరణాలు ఉండొద్దని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అవంతి తోపాటు గ్రామ యువకులు పాల్గొన్నారు



## జోరుగా తేదేపా సభ్యత్వాలు

**పెబ్బేరు డిసెంబర్ 1 (జనంసాక్షి)**
వనపర్తి నియోజకవర్గం పెబ్బేరు మండలంలోని పాతపల్లి రంగాపూర్ గ్రామాలలో ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు నమోదు చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఎస్. రామన్ గౌడ్ మాట్లాడుతూ..తెదేపా హయాంలో జరిగిన అభివృద్ధి అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను ప్రచారం చేస్తూ సభ్యత్వ కార్యక్రమాలను కొనసాగించాలని కార్యకర్తలకు సూచించారు. ఇదే ఉత్సాహంతో సభ్యత్వ నమోదు జరుగుతుందని రామన్ గౌడ్ అన్నారు. రవీందర్ నాయుడు మండల తెలుగుదేశం పార్టీ నాయకుడు పాతపల్లి గ్రామానికి చెందిన కే. శిరీష పిజి ఎకనామిక్స్ అభ్యసిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అభిమానంతో ఉత్సహంగా సభ్యత్వం నమోదు చేశారు. గృహినులు భీందుమతి, పద్మమ్మ, కే. శివశంకర్, ఏ. చరిత, సంధ్య, తదితరులు సభ్యత్వం నమోదు చేశారు.

# కొండా సురేఖ మతిస్థిమితం లేని మంత్రి

## బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు అల్లుడు కృష్ణ

**కల్వకుర్తి డిసెంబర్ 01(జనం సాక్షి)**

కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతగాక మౌలిక వసతులు కల్పించలేక మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులను పొట్టన పెట్టుకుంటున్నా దౌర్భాగ్య కాంగ్రెస్ ప్రభుత్వం అని టిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు అల్లుడు కృష్ణ అన్నారు. మీ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి విద్యార్థులకు సరైన మౌలిక వసతులు కల్పించి ఉంటే ఈ రోజు 48 మంది విద్యార్థులు చనిపోయే పరిస్థితి వచ్చేది కాదు అని ఏ మాత్రం ఇంకిత జ్ఞానం లేకుండా సిగ్గు లేకుండా ఒక అదనపు డీజీపీ స్థాయి హోదాను వదులుకొని పేద విద్యార్థులకు జ్ఞానాన్ని బోధించాలని కేసీఆర్ తలపెట్టిన కార్యదీక్షకు



మార్గదర్శకులు అయినటువంటి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పైన ఫుడ్ పాయిజన్ లో హస్తము అనడం మీ అంత దౌర్భాగ్య పరిస్థితి ఏది లేదు అని అన్నారు. డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పైన నిన్న ఒక మానవత్వం లేని మంత్రి కొండా సురేఖ అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అని అన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గురుకుల సెక్రెటరీ ఉన్నప్పుడు ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీల, పిల్లలను కొన్ని లక్షల మందిని ఉన్నంత స్థానంలోకి తీసుకెళ్లిన గొప్ప వ్యక్తి అని అటువంటి వ్యక్తి గురించి మాట్లాడడం మీకు తగదు అని బిఆర్ఎస్ ప్రభుత్వం లో ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ గురుకుల సెక్రెటరీ ఉన్నప్పుడు ఏ విధమైన మంచి పనులు చేశాడో మీరు ఒకసారి రికార్డు చెక్ చేసుకోవచ్చు అని తెలిపారు. మీకు చేతనైతే మీ కాంగ్రెస్ ప్రభుత్వంలో గురుకుల పాఠశాలలలో ఫుడ్ ఫాయిజాన్ గురించి అదే విదంగా గురుకుల పాఠశాలలో జరుగుతున్న సంఘటనల గురించి మాట్లాడండి అంతే గాని, బడుగు,బలహీన వర్గాల బాగుకోరే ఆర్ఎస్పీ పైన ఇంకొక్క సారి విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.




## పేట జిల్లాకు మరో నాలుగు 108 అంబులెన్సులు రానున్నాయి

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

ప్రమాద సమయాల్లో అపర సంజీవనిగా సేవలం దించే 108 నూతన వాహనాలు జిల్లాకుమరో నాలుగు అంబులెన్సులు రానున్నాయని,108 జిల్లా కోఆర్డినేటర్ రాఘవేంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లాలో కొన్ని చోట్ల 108 వాహనాలు లేక ఇతర మండలాలపై ఆధారపడుతు న్నాయి.పక్క మండ లాల్లో వాహనాలు అందుబాటులో లేన ప్పుడు అత్యవసర పరి స్థితుల్లో సేవలు అందక పలువురు ప్రాణాలు కోల్పోతు న్నారు. అలాంటి పరిస్థితి రాకుండా ప్రతి మండలా నికి ఓ 108 అంబులెన్స్ ఉండేలా చూడాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది.ఈ నేపథ్యంలో మన పేట జిల్లాకు ఊట్కూర్, దామరగిద్ద,నర్వ మాగనూరు,మండలాలకు నూతన అంబులెన్సు రానున్నాయి.డిసెంబరు 2న హైదరాబాద్లో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి చేతుల మీదుగా వీటిని ప్రారంభించనున్నారు. నారాయణపేట జిల్లాకు నూతన108 నాలుగు అంబులెన్సు కేటాయించినట్లుగా సమాచారంప్రతి అంబులెన్స్వాహనానికి ఆరుగురు సిబ్బందిప్రతి వాహనంలో ఇద్దరు పైలట్లు,ఇద్దరు టెక్నీషియన్లతోపాటు వీరికి రిలీవ్ ఇచ్చేం దుకు మరో పైలట్, ఓ టెక్నీషియను ఇప్పటికే అధికారులు నియమించి ఆయా మండలాలకు కేటాయించారు.నేడు హైదరాబాద్లో సీఎం రేవంత్రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తారని సమాచారం ఉందని ,108జిల్లా కోఆర్డినేటర్ రాఘవేంద్ర తెలిపారు

## ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం ర్యాలీని ప్రారంభించిన జిల్లా గ్రంథాలయ చైర్మన్

**గద్వాల నడిగడ్డ, డిసెంబర్ 1 (జనంసాక్షి)**




ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం ర్యాలీని జోగులాంబ గద్వాల జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు, డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ సిద్ధప్ప ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం గద్వాల కేంద్రంలోని కృష్ణవేణి చౌరస్తా నుంచి పాత డిఎంఅండ్ హెచ్ఓ కార్యాలయం వరకు వైద్య సిబ్బంది,ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు ఎయిడ్స్ వ్యాధి గురించి అవగాహన కల్పించే నినాదాలు ఇస్తూ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారి డాక్టర్ ఎస్.కె సిద్దప్ప తో పాటు ఎయిడ్స్ అండ్ లెప్రసీ పిఓ డాక్టర్ రాజు,ఆశ వర్కర్లు,ఎన్జీవో లు నర్సింగ్ కళాశాల విద్యార్థినిలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి డిఎల్ఎస్ ఏ సెక్రటరీ గంట కవితా దేవి, డిఎంఎంహెచ్ఓ డాక్టర్ సిద్ధప్ప ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడుతూ జిల్లాలో ఎయిడ్స్ పరిమితిని తగ్గించుటకు కృషి చేస్తున్న ప్రతి ఒక్క సిబ్బందిని అత్యుత్తమ సేవలు అందించిన ఎన్జీవోలకి హెల్త్ వర్కర్లకి అప్రిసియేషన్ సర్టిఫికెట్స్, మొమెంటులను డిఎంహెచ్ఓ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపర్డెంట్, ఆర్ఎంఓ లు పంపిణీ చేయడం జరిగింది.ప్రతి విభాగం నుంచి వారు చేస్తున్న సర్వీస్ల గురించి వైద్య అధికారులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ రాజు, డాక్టర్ నవీన్ కుమార్ రెడ్డి, జిల్లా ఆస్పత్రి వైద్యాధికారులు, మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ వినోద్, ఆర్ఎంఓ డాక్టర్ వృశాలి ,డాక్టర్ ప్రియాంక, సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ బి. ఇందిర, అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ మాధుర్య, డాక్టర్ ఏంజెల్, నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపల్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు, డిఐఎస్హెచ్ ఏ ,సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రభుత్వ వసతి గృహాలలోని విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

### బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అనిల్ కుమార్

**కల్వకుర్తి డిసెంబర్ 01(జనం సాక్షి)**

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు విద్యార్థులకు అందించే భోజనం, అల్పాహారం, కలుషితం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అనిల్ కుమార్ అన్నారు. నేడు కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ బీసీ వసతి గృహాలను సందర్శించి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది, విద్యార్థులకు కనీసం మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, కిటికీలు, ఫ్యాన్లు మరుగుదొడ్లు సరిగా లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. విద్యార్థులకు నాణ్యత గల ఆహారాన్ని అందించాలని ప్రతి రోజు వంట సామగ్రిని పరిశీలించలని మెనూ ప్రకారం అందాల్సిన ఆహారాన్ని నాణ్యతతో కూడిన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని అన్నారు. చలికాలం దృష్ట విద్యార్థులకు, రగ్గులు, గిజర్లు అందించాలని క్షేత్ర స్థాయిలో అధికారులు తనిఖీలు చేపట్టి విద్యార్థులకు నాణ్యత గల ఆహారం అందించేలా చర్యలు తీసుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు విక్రమ్ గౌడ్ వీరభద్ర, శ్రీనివాసులు, ఆంజనేయులు, పాల్గొన్నారు.

## నేడు గుమ్మడి నర్సయ్య రాక

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**



జిల్లా కేంద్రానికి ఇల్లెందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య వస్తున్నారు. ఉదయం 12 గంటలకు నారాయణపేట మండలం అప్పిరెడ్డిపల్లి గ్రామంలో, మధ్యాహ్నం రెండు గంటలకు నారాయణపేట టౌన్లో సిపిఐ ( ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారు. అదేవిధంగా దామరగిద్ద మండలం ఉడుమల్ గిద్ద గ్రామంలో సాయంత్రం 6 గంటలకు షహీద్ భగత్ సింగ్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారు.అదే రకంగా సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కేజీ రామచంద్రారెడ్డి, కృష్ణారెడ్డి, హన్వేష్ చారి, జిల్లా కార్యదర్శి బి రాము,డివిజన్ కార్యదర్శి కాశీనాథ్, కాలేశ్వర్ అడ్వకేట్ , సలీం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు,పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు ప్రదీప్, పీడీఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణ, సబ్ డివిజన్ కార్యదర్శి కొండ నరసింహులు, ఇతర ప్రజాసంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారు.అరుణోదయ కళాకారుల కళారూపాలు ఉంటాయి.ఇట్టి కార్యక్రమాలకు నారాయణపేట జిల్లా మాస్ లైన్ పార్టీ కార్యకర్తలు ప్రజా సంఘాల కార్యకర్తలు పాల్గొనాలని కోరుతున్నాము.

## హలో మాల, చలో హైదరాబాద్

**కృష్ణ, డిసెంబర్ 01 (జనం సాక్షి)**



మండలం మురహరి దొడ్డి గ్రామ నుండి సోమవారం సికింద్రాబాద్ పెరెడ్ గ్రౌండ్లో జరిగే మాలల సింహ గర్జన సభకు బయలుదేరిన మురహరి దొడ్డి మాలల సింహాలు, ఎస్సీలకు కావాల్సింది వర్గీకరణ కాదని 20% శాతం రిజర్వేషన్ కావాలని మండల మాల మహానాడు మండల అధ్యక్షుడు మహేందర్ అన్నారు. ఆదివారం నాడు హైదరాబాద్ పరెడ్ గ్రౌండ్లో జరిగే మాలల సింహగర్జనకు ప్రత్యేక వాహనంలో బయలుదేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో రెండో స్థానం ఉన్న మాలలు తమ సత్తా చూపిస్తామని. రాష్ట్రంలో పెరిగిన ఎస్సీల జనాభానిష్పత్తికి అనుగుణంగా కేంద్రం, రాష్ట ప్రభుత్వాలు రిజర్వేషన్ పెంచాలన్నారు.

## మిట్ట ఆంజనేయస్వామి ఆలయానికి సౌండ్ సెట్ వితరణ

**పెబ్బేరు డిసెంబర్ 1 (జనంసాక్షి)**

పెబ్బేరు పట్టణంలోని ప్రముఖ మిట్ట ఆంజనేయస్వామి ఆలయానికి ఆదివారం అమావాస్య సందర్భంగా స్థానికులు వల్లభ్ రెడ్డి దిలీప్ కుమార్ రెడ్డి 50 వేల రూపాయల విలువ కలిగిన సౌండ్ సిస్టమ్ సెట్టును వితరణగా అందజేశారు. గత కొంత కాలంగా భక్తులకు ఆలయంలో భక్తి గీతాలు లేకపోవడం వల్ల ఇబ్బందులు ఉండేవని ఆలయ అర్చకులు నవీన్ కుమార్ చార్యులు తెలిపారు. భక్తుల కోర్కె మెరకు బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు వల్లప్ రెడ్డి దిలీప్ కుమార్ రెడ్డి దంపతులు స్పందించి ఆలయానికి సౌండ్ సిస్టమ్ సెట్ ఉచితంగా అందజేశారు. ఆలయ కమిటీ తరపున దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని వారికి ఆలయం తరఫున ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గౌని బూచరెడ్డి, నాయకులు లక్ష్మికాంతా రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, బసాల



వెంకటేశ్వర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, మేకల ఎల్లయ్య, రాజశేఖర్, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మాలల సింహగర్జన సభకు బయలుదేరిన ఉద్యోగులు

నాగర్ కర్నూల్, డిసెంబర్ 1(జనంసాక్షి): సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో ఆదివారం నిర్వహించిన మాలల సింహ గర్జన సభకు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం నుండి మాల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. మాల ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కోన గోవర్ధన్ జెండా ఊపి హలో మాల చలో హైదరాబాద్ బస్సును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సభ జిల్లా కన్వీనర్ లెక్చరర్ కందూరి కృష్ణయ్య, ఆర్గనైజింగ్ సెక్రెటరీ సామ రమేష్, కోశాధికారి ప్రభాకర్, సభ్యులు కురుమయ్య, చెన్నయ్య, బాలరాజు, శేషగిరి, నరసింహ, శేఖర్, డాక్టర్ శంకరయ్య, సంకిరాజు, టి నాగయ్య, రామకృష్ణ శివకుమార్ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణ కాదు, ఎస్సీలకు 20శాతం రిజర్వేషన్ కావాలి

కృష్ణ, డిసెంబర్ 01 (జనంసాక్షి) ఎస్సీలకు కావాల్సింది వర్గీకరణ కాదని 20శాతం రిజర్వేషన్ కావాలని మండల మాల మహానాడు మండల అధ్యక్షుడు మహాదేవ్ అన్నారు. ఆదివారం నాడు హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే మాలల



సింహగర్జనకు ప్రత్యేక వాహనంలో బయలుదేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో రెండో స్థానంలో ఉన్న మాలలు తమ సత్తా చూపిస్తామని, రాష్ట్రంలో పెరిగిన ఎస్సీల జనాభా నిష్పత్తికి అనుగుణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రిజర్వేషన్ పెంచాలని ఎస్సీలకు కావాల్సింది వర్గీకరణ కాదని 20 శాతం రిజర్వేషన్ అవసరం ఉందని అన్నారు, నేడు జరిగే మాలల సింహగర్జన సభను విజయవంతం చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని మురహరిదొడ్డి, హిందూపూర్, చేగుంట ముడుమల్, అయినాపూర్, ఆలంపల్లి, తంగడిగి, వివిధ గ్రామాల నుంచి ప్రత్యేక వాహనంలో హైదరాబాద్‌కు బయలుదేరారు. ఈ కార్యక్రమములో మల్లికార్జున్, సుభాష్, వెంకటేష్, శ్రీనివాస్, కృష్ణ, బాలు, మహాదేవ్, మరహరిదొడ్డి మహేంద్ర, మారుతి, సురేష్ తదితరులు ఉన్నారు.

### ప్రతిభ కలిగిన క్రీడాకారులతో జిల్లా సీనియర్ కబడ్డీ జట్టు ఎంపిక

**జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మండ్ల కురుమయ్య**

వీపనగండ్ల, డిసెంబర్ 01 (జనంసాక్షి) రాష్ట్రస్థాయిలో ఈనెల ఏడవ తారీఖు నుండి పదవ తారీకు వరకు హైదరాబాదులోని లాల్ బహదూర్ స్టేడియంలో జరిగే



కబడ్డీ సీనియర్ బాలికల జట్టును ఆదివారం ప్రతిభ కలిగిన 12 మంది క్రీడాకారులను రాష్ట్రస్థాయి కి ఎంపిక చేయడం జరిగిందని జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మండ్ల కురుమయ్య తెలిపారు. రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు లక్ష్మి, అనూష, చిట్టెమ్మ, శాంతమ్మ, శ్రీ వాణి, తులసి,పద్మ, వెన్నెల, శిరీష, నిర్మల, హారిక, ప్రవళిక, మానస, లక్ష్మి వనపర్తి జిల్లా కబడ్డీ జట్టు నుండి ఎంపికయ్యారు. వనపర్తి జిల్లా కబడ్డి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం రాము, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎం. కురుమయ్య ఆధ్వర్యంలో జట్టును ఎంపిక చేశారు.

# పోలీస్ కిష్టయ్య జయంతిని అధికారికంగా జరపాలి

వనపర్తి,డిసెంబర్01(జనంసాక్షి): నా చావుతోనైనా తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయాలని కోరుతూ పిస్టల్ తో కాల్చుకొని అమరుడైన పోలీసు కిష్టయ్య జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని పలువురు ప్రముఖులు డిమాండ్ చేశారు.మలిదశ ఉద్యమంలో అమరుడైన పోలీసు కిష్టయ్య వర్ధంతిని వనపర్తి జిల్లా కేంద్రంలో పలువురు ప్రముఖులు జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం 2009 డిసెంబర్ 1న ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కామారెడ్డి పట్టణ నడిబొడ్డున పోలీస్ డ్యూటీలో ఉండి సెల్ టవర్ ఎక్కి జై జై తెలంగాణ అంటూ సర్వీస్ తుపాకీతో కణతపై కాల్చుకొని పుట్టగొక్కుల వీర మరణం పొంది తెలంగాణ తొలి పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ అమరుడయ్యాడని గుర్తు చేశారు.




ప్రత్యేక తెలంగాణ వస్తే వెనుకబడిన జాతుల వారు ఆర్థికంగా రాజకీయంగా అభివృద్ధి చెందుతారని చెప్పేవాడని అన్నారు.సీమాంధ్ర పాలనలో బడుగు బలహీన వర్గాల స్థితిగతులను చూస్తూ భరించలేక ఆత్మ బలిదానానికి పూనుకున్నారన్నారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కొరకు పోలీస్ కిష్టయ్య వీర మరణాన్ని గుర్తింపుగా తెలంగాణ ప్రభుత్వాలు అధికారికంగా వర్ధంతి జయంతి వేడుకలు నిర్వహించాలని, అదేవిధంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కొరకు అమరుడైన పుట్టకొక్కుల పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ విగ్రహం పోలీసులకు స్ఫూర్తిగా ప్రతి పోలీస్ స్టేషన్ ఆవరణలో విగ్ర ప్రతిష్టాపన చేయాలని, పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ కుటుంబాన్ని ఆర్థికంగానూ మరియు వారి కుటుంబానికి ఉద్యోగ కల్పిస్తూ ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ బొలెముని లక్ష్మయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, డాక్టర్ పగిడాల శ్రీనివాస్, వివిధ పార్టీలకు చెందిన ముదిరాజ్ నాయకులు నందిమల్ల అశోక్, పుట్ట బాలరాజు, నందిమల్ల యాదయ్య, రాగి వేణు, ఎర్ర మన్యం, జానంపేట శ్రీనివాసులు, ఉందేకోటి నాగేంద్ర, బొలెముని కృష్ణయ్య, ఉందే కోటి లక్ష్మయ్య, నందిమల్ల రమేష్, పిట్టల శ్రీనివాస్, దూడల రమేష్, సంతోష్, రంగం కిష్టయ్య, ఆంజనేయులు, అశోక్ పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీలు విద్యార్థుల ప్రతిభకు ఎంతో దోహదపడతాయి



ఏఎంఓ మహానంది

వీపనగండ్ల డిసెంబరు 01 (జనం సాక్షి) రినీవబుల్ ఎనర్జీ రీసోర్స్ అనే అంశం పైన నిర్వహించిన వ్యాసరచన పోటీలకు ఏ.ఎం.ఓ మహానంది ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పోటీ పరీక్షల నిర్వహణ వలన విద్యార్థులలో పోటీతత్వం ఏర్పడి ప్రతిభ చూపించుకునే అవకాశం ఉంటుందని విద్యార్థుల భవిష్యత్తుకు చాలా ఉపయోగపడతాయని వారు అన్నారు. వ్యాసరచన పోటీలలో ఆంగ్ల మాధ్యమంలో నజీర, జడ్పీహెచ్ఎస్ హరిజనవాడ, శృతి జడ్‌పిహెచ్ఎస్ శ్రీరంగాపూర్, డి సౌమ్య కేజీబీవీ అమరచింత విద్యార్థులు ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలలో విజేతలుగా ఎంపికయ్యారు. తెలుగు మాధ్యమంలో కే శైలజ జడ్‌పిహెచ్ఎస్ బలిజపల్లి, బి పవన్ జెడ్పిహెచ్ఎస్ చిట్యాల, బి అనిత జెడ్పిహెచ్ఎస్ ఆత్మకూర్ విద్యార్థులు ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలలో ఎంపికయ్యారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు డిసెంబర్ రెండవ తేదీన జిల్లా విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా బహుమతుల ప్రధానోత్సవం చేస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌పిఎస్‌టి జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి వేణు చారి, ఉపాధ్యక్షులు కే.బలరాముడు, కోశాధికారి విష్ణు, ఉపాధ్యాయులు శ్రీను, రవీందర్ గౌడ్, యాదగిరి, లోకా రెడ్డి, నరేష్, జగదీష్, శ్రీనివాస్, రాజు, మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాపాలన వ్యాసరచన పోటీల్లో చురుగ్గా పాల్గొన్న విద్యార్థులు

**మదనాపురం ఎంఈఓ షేక్ ఫరూక్ హుసేన్**

వనపర్తి,డిసెంబర్01(జనంసాక్షి): వనపర్తి జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు ప్రజా పాలనా విజయోత్సవాలు అనే అంశంపై ఏర్పాటు చేసిన వ్యాసరచన పోటీల్లో విద్యార్థులు చురుగ్గా పాల్గొన్నారని మదనాపురం ఎంఈఓ షేక్ ఫరూక్ హుసేన్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వ్యాసరచన పోటీలు స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో ఈ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ పోటీల్లో మండల లో ఉన్న జిల్లా పరిషత్, అన్ని మండల పరిషత్ పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్నారని, ఈ కార్యక్రమాన్ని సోషల్ ఉపాధ్యాయులు రమేష్ గౌడ్, శ్యాంప్రసాద్, లక్ష్మయ్య,సీఆర్పీ రమేష్, ఎంఐఎస్ రాజేష్ నిర్వహించారన్నారు.వ్యాసరచనలను మూల్యాంకనం చేసి ప్రథమ, బహుమతిని అజ్జకొల్లు హైస్కూల్ విద్యార్థిని దివ్య సాధించగా ఆమెకు రూ.1000, ద్వితీయ బహుమతి విజేత టి.వందన కు రూ.700 రూపాయలు, తృతీయ శ్రీ నిధికి రూ.500 రూపాయల నగదు తో పాటు ప్రశంస పత్రాలు అందజేసినట్లు తెలిపారు.

## వ్యాసరచన పోటీలతో విద్యార్థుల సృజనాత్మక నైపుణ్యత తెలుస్తుంది

వీపనగండ్ల, డిసెంబర్ 01 (జనంసాక్షి) వీపనగండ్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం తెలంగాణ ప్రభుత్వ ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా విద్యాశాఖలో నిర్వహిస్తున్న వ్యాసరచన పోటీ నిర్వహించడం జరిగింది. ఈ వ్యాసరచన పోటీలకు మండల పరిధిలోని ఎనిమిది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి నరసింహ మాట్లాడుతూ..విద్యార్థులు ఈ పోటీ పరీక్షల్లో పాల్గొని విద్యార్థుల్లో ఉన్నటువంటి సృజనాత్మకత నైపుణ్యాలు పెంపొందించుకునే అవకాశం ఉంటుందని అన్నారు.ఈ పోటీ పరీక్షల్లో ప్రథమ విజేతగా జయ వర్ధన్ జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాల వీపనగండ్ల, ద్వితీ



య విజేతగా శ్రీవల్లి జడ్‌పిహెచ్ఎస్ తూము కుంట, తృతీయ విజేతగా హర్షియా కేజీబీవీ. వీపనగండ్ల విజేతలుగా నిలిచారు. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు జిల్లా స్థాయిలో నిర్వహించే వ్యాసరచన పోటీలో పాల్గొంటారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ఆనంద్ రెడ్డి, శ్రీనివాసులు, చంద్రారెడ్డి, శ్రీనివాసులు, రాధా, సిఆర్‌పి వెంకటేష్, నాగరాజు, శేఖర్ పాల్గొన్నారు.

### పేట మార్కెట్‌లో వరి కొనుగోలు ఉండదు

**మార్కెట్ చైర్మన్ శివారెడ్డి**

నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి): నారాయణపేట మార్కెట్‌లో ఈ నెల 2న సోమవారం వరికొనుగోలు ఉండదని మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్.సదాశివ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రోజు కేవలం కందుల వ్యాపారం మాత్రమే



జరుగుతుం దన్నారు.వడ్ల వ్యాపారం ఒక రోజు తూఫాను వచ్చే అవకాశం ఉన్నందున నిలిపివేయడం జరిగిందని తెలిపారు. రైతు లు గమనించి సహకరించాలని కోరారు.

# రాష్ట్రస్థాయి భగవద్గీత కంఠస్థ పోటీల్లో మక్తల్ విద్యార్థి ప్రతిభ

**మక్తల్ డిసెంబర్ 01 (జనంసాక్షి)**

పాలమూరు జిల్లా కేంద్రము విశ్వహిందూ పరిషత్ కార్యాలయంలో జరిగిన జిల్లా స్థాయి భగవద్గీత కంఠస్థ పోటీలలో మక్తల్ విద్యార్థులు పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి గెలుపొంది బహుమతులు, ప్రశంసా పత్రాలు అందుకున్నారు. శిశు స్థాయిలో హర్షవర్ధన్ రెండవ తరగతి విద్యార్థి పాల్గొని జిల్లాస్థాయిలో ద్వితీయ బహుమతి, ప్రశంసా పత్రాన్ని అందుకున్నాడు. అలాగే ఉన్నత స్థాయి విభాగంలో యు.మల్లేష్ సాగర్ 8వ తరగతి విద్యార్థి పాల్గొని జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి, ప్రశంసా పత్రాన్ని, కళాశాల స్థాయి విభాగంలో హరి కుమార్ విద్యార్థి జిల్లాస్థాయి భగవద్గీత కంఠస్థ పోటీలలో పాల్గొని ప్రథమ బహుమతి, ప్రశంసాపత్రాన్ని జిల్లా అధ్యక్షులు



మద్ది యాదవరెడ్డి, కొత్త హనుమంతు, రామకృష్ణ చేతుల మీదుగా అందుకున్నారు. ప్రాథమిక స్థాయి విభాగంలో నవిత ఐదవ తరగతి విద్యార్థి, డి. భార్గవి ఏడవ తరగతి విద్యార్థి, మాగనూరు మండలం వడ్వాట్ గ్రామానికి చెందిన రజిత ఏడవ తరగతి విద్యార్థిని పాల్గొని ప్రోత్సాహక బహుమతులు, అందుకున్నారు. కళాశాల స్థాయి విభాగంలో విద్యార్థి హరి కుమార్ ప్రథమ స్థానంలో గెలుపొంది రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా స్థాయి భవద్గీత కంఠస్థ పోటీలలో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరచి గెలుపొంది బహుమతులు అందుకున్న విద్యార్థులు అందరినీ శ్రీ పడమటి ఆంజనేయ స్వామి ఆలయ ధర్మకర్త పి ప్రాణేశాచారి, విశ్వహిందూ పరిషత్ ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి వి. భీమ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు వాకిటి భీమన్న, పట్టణ కార్యదర్శి మల్లికార్జునరావు, భజరంగదళ్ ప్రఖండ ప్రముఖ్ బి.రాహుల్ నాగరాజు, నరేష్ కుమార్, మూర్తి, అక్షయ్, శ్రీనివాసులు, రవీందర్ రెడ్డి,మల్లయ్య,సురేష్ కుమార్, రాఘవేందర్ తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# విజయోత్సవాలపై మండల స్థాయి వ్యాసరచన పోటీలు



**మల్దకల్ డిసెంబర్ 1(జనంసాక్షి)**

డైరెక్టర్ పాఠశాల విద్య తెలంగాణ వారి ఆదేశాను సారము ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు తెలంగాణ రైసింగ్‌లో భాగంగా ఆదివారం మండల స్థాయి వ్యాస రచన పోటీ పునరుద్ధరింపదగిన వనరులు అనే అంశంపై నిర్వహించారు. ఈ పోటీలలో మండలములోని వివిధ ఉన్నత పాఠశాలలు కస్తూరిబా విద్యాలయం విద్యార్థులు, విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా కేపీ జ్యోతి, పద్మ వ్యవహరించారు. ఈ వ్యాస రచన పోటీలో మొదటి స్తానం కె.మంజుల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్, రెండవ స్తానం దివ్య.కెజిబివి మల్దకల్, మూడవ స్థానం రవి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల అమరవాయి విద్యార్థులు గెలుపొందారు. ఈ పోటీలలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి ప్రశంస పత్రం, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి సురేష్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రజావిజయోత్స వాలలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యా శాఖ ఆధ్వర్యములో విద్యార్థులలో దాగి వున్న నైపుణ్యాలను వెలికి తీసే ప్రక్రియలో పునరుద్ధరించ దగిన వనరులు అనే అంశంపై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. విద్యార్థులందరు ఇటువంటి కార్యక్రమములో తప్పని సరిగా పాల్గొనాలని అందమైన భవిష్యత్ నిర్మాణంలో విద్య యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూసందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కెజిబివి స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి కె.ఎ. జ్యోతి,పద్మ తదితరులు పాల్గొనారు.

# వీపనగండ్లలో కాంగ్రెస్ విజయోత్సవాల కళా యాత్ర కార్యక్రమం

**వీపనగండ్ల, డిసెంబర్ 2 (జనం సాక్షి).**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం డిసెంబర్ 7 వరకు నిర్వహిస్తున్న ప్రభుత్వ విజయోత్సవాల కళాయాత్ర కార్యక్రమంలో భాగంగా ఆదివారం వీపనగండ్ల మండల పరిధిలోని వల్లభాపురం, తూముకుంట, వీపనగండ్ల గ్రామాలలో కళాకారుల చేత కళా ప్రదర్శనలు నిర్వహించారు. కళాకారుల ప్రదర్శనలు ప్రజలను ఆకట్టుకున్నాయి. మండల కేంద్రంలోని దేవుని మాన్యం రైతు వడ్ల కల్లాల దగ్గర తెలంగాణ సాంస్కృతిక సారథి కళాజాత బృందం తమ



యొక్క ఆటపాటల ద్వారా ప్రజలను ఆకట్టుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు రైతులకు రుణమాఫీ, రైతు పండించిన సన్న వడ్లకు 500 రూపాయల బోనస్, మహాలక్ష్మి పథకం ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీ లేని రుణాలు వంటి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తమ ఆటపాటల ద్వారా వివరించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు ఆయా గ్రామాల మహిళా సంఘాల సభ్యులు రైతు సంఘాలు హమాలి కార్మికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాబృందం నాయకుడు గుడిసె శివలింగం, కళాకారులు ఎస్. శ్రీనివాసులు, డి కృష్ణయ్య, దప్పు నరసింహ, బోనాసి రాజు, ఏన్.సువర్ణ, ఏం.రాధా పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ప్రైవేటు కంపెనీలకు అప్పగించొద్దు



**సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్**

మాగనూర్ డిసెంబర్ 01 (జనం సాక్షి):

భవన నిర్మాణ కార్మికులకు అందించే సంక్షేమ పథకాలను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పవద్దని పెండింగ్లో ఉన్న క్లెయిమ్లలకు వెంటనే నిధులు విడుదల చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్‌రామ్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పుంజనూర్ ఆంజనేయులు డిమాండ్ చేసారు, మండల కేంద్రంలో జరిగిన మేస్త్రీల సంఘం నాయకుల ఆదివారం రోజు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అర్హులైన భవన నిర్మాణ కార్మికులకు తెలంగాణ భవన సంక్షేమ బోర్డు ద్వార గుర్తుంపు కార్డులు కార్మిక అధికారులు అందజేయాలన్నారు. సరైన సమయంలో కార్డులు రెన్వాల్ చేయక బోర్డు ద్వార అందే ప్రయోజనం పొందడం లేదన్నారు..కార్మికుల కార్డులు ప్రభు త్వమే రేన్వాల్ చేయాలని డిమాండ్ చేసారు. వలసలు వెళ్లి పని చేస్తు ప్రమాదవశాత్తు మరణిస్తున్న భవన నిర్మాణ కార్మికులకు కార్డుతో సంబంధం లేకుండా బాధిత కుటుంబాలకు సహాయం అందివ్వాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో మేస్త్రీల సంఘం నాయకులు కొల్వూర్ నర్సిములు, కుమ్మరి మారెప్ప, బాల్దాస్ రమేష్, బోయరవి, ఒంటెల్ వెంకటయ్య, దాసరి వీరేష్, కోనింటి మల్లేష్, దాసరి రాజు తదితరులు పాల్గొన్నారు



# ఖిల్లాలో ఘనంగా వీరబద్ర స్వామి అమావాస్య ప్రత్యేక పూజలు

**ఖిల్లా ఘనపురం డిశంబర్ 1 (జనంసాక్షి)**

ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని స్థానిక శ్రీశ్రీశ్రీ ఘనలింగేశ్వర భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయము నందు ఆదివారం అమావాస్య సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించడం జరిగింది. అమావాస్య ప్రత్యేక పూజలకు వివిధ గ్రామాల నుండి రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కమ్మరి గోపి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాళ్ల కృష్ణయ్య, రాజు, ఆంజనేయులు, డ్రైవర్ విజయ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు నేరడుగాంలో కార్తీక దీపోత్సవం

**మాగనూర్ డిసెంబర్ 1(జనం సాక్షి):**

నారాయణపేట జిల్లా మాగనూర్ మండలం నేరడగం గ్రామ శ్రీ సిద్ధలింగేశ్వర పశ్చిమాద్రి సంస్థాన విరక్తమఠంలో పవిత్ర కార్తీక మాస సందర్భంగా ఈ నెల 2న సోమవారం సాయంత్రం 6 గంటలకు కార్తీక మాస దీపోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పిఠాదిపతి పంచమ సిద్దలింగ మహాస్వామి తెలిపారు.సద్భక్తులు ఈ పుణ్యమయ కార్యక్రమం లో పాల్గొని తీర్థ ప్రసాద స్వీకరించి శ్రీ సిద్ధలింగేశ్వర కృపకు పాత్రులు కావాలనీ కోరారు.సద్భక్తులు దీపోత్సవ కార్యక్రమమానికి శక్తానుసార మట్టి దీపం,నూనె సేవా చెయాలని సూచించారు.



# ఆర్టిసి డ్రైవర్‌ను పరామర్శించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**ఖిల్లా ఘనపూర్ డిసెంబర్ 1(జనంసాక్షి)**

ఖిల్లా ఘనపురం మండల పరిధిలోని మామిడిమాడ గ్రామానికి చెందిన అనిమోని. శ్రీనివాసులు ఆర్‌టిసి డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. ఇటీవల యాక్షిడెంట్ జరిగి గాయపడి మేడికోవర్ హాస్పిటల్ నందు చికిత్స తీసుకుంటున్న విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆదివారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పారు. శ్రీవాసులు కుటుంబానికి అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఆయన ఆరోగ్య పరిస్థితి వైద్యులను అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. మాజీ మంత్రి వెంట మామిడి మడ గోపి, తదితరులు ఉన్నారు.

# మరోసారి కేఎల్ఐ కాల్వకు గండి

**కల్వకుర్తి డిసెంబర్ 01(జనం సాక్షి)**

కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల పరిధిలోని బర్కత్ పల్లి గుండాల గ్రామ శివారులో ఉన్న కేఎల్ఐ డి -82 కాల్వకు మళ్లీ గండి పడింది. ఇప్పటివరకు 8 సార్లు ఈ కాలువకు గండిపడడంతో స్థానిక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కాలువ నీళ్లు దిగువకు వెళ్లి పంటలు మునిగిపోవడం ఎగువన ఉన్న పొలాలకు నీరు అందక పంటలు ఎండిపోతున్నాయి అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ గండిని పూడ్చుడానికి రైతులు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. ఇప్పటికైనా అధికారులు స్థానిక ఎమ్మెల్యే స్పందించి కాలువకు మరమ్మత్తులు చేయించాలని గ్రామస్తులు చుట్టుపక్కన గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచులు నరసింహ ముదిరాజ్, యువ నాయకులు పోలే అశోక్, లాలయ్య, రామచంద్రయ్య గౌడ్ ,రమేష్, రైతులు పాల్గొన్నారు.



## ప్రజా విజయోత్సవాలపై మండి పడ్డ బిఆర్ఎస్ నాయకులు

**సిద్దిపేట బ్యూరో డిసెంబర్ 01 (జనంసాక్షి)**

రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులు ప్రజా పాలన అని చెప్పి దగా పాలన చేస్తున్నారని వారు చేసేది విజయోత్సవాలు కాదు వంచన ఉత్సవాలని సిద్దిపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాల సాయిరాం, పార్టీ సీనియర్ నాయకులు గుండు భూపేష్ ఆరోపించారు. ఆదివారం నాడు సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రజలకు ఎన్నో అమలు కాని హామీలు ఇచ్చి అవి నెరవేర్చకపోగా విజయోత్సవాల పేరిట ప్రజాధనం వృధా చేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఏ హామీని పూర్తిగా నెరవేర్చిందో ప్రజలకు చెప్పాలన్నారు. ఎకరానికి 15000 రైతుబంధు ఇవ్వక, రైతు రుణమాఫీ పూర్తిగా చేయనందుకు విజయోత్సవాలు చేసుకుంటున్నారా అర్థం కావడం లేదన్నారు. ఈ మీడియా సమావేశంలో కౌన్సిలర్లు సాయన్నగారి సుందర్, సాయి ఈశ్వర్ గౌడ్, మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ సయ్యద్, బి ఆర్ ఎస్ నాయకులు మోహిజ్, నాగరాజు, రమేష్, గుజ్జ రాజు, హైమద్, బండి శ్రీకాంత్, రాజశేఖర్, భానుచందర్ పలువురు పాల్గొన్నారు.



## పాపన్నపేట మండలం విద్యార్థి రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక

**మెదక్ జిల్లా బ్యూరో డిసెంబర్ 1 (జనంసాక్షి ):**

మెదక్ పట్టణంలోని వెస్లీ హై స్కూల్లో గత రెండు రోజుల జిల్లా వైజ్ఞానిక ఇన్స్పైర్ కార్యక్రమం జరిగింది. పాపన్నపేట మండలం లింగాయి పల్లి చీకోడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి శివ చైతన్య సీనియర్ కేటగిరిలో విపత్తుల నిర్వహణ ఉప అంశంలో భాగంగా ఆర్ కిషన్ ప్రసాద్ గైడ్ టీచరుగా రూపొందించిన అత్యాధునిక హైడ్రాలిక్ జెసిబి, మల్టీపర్పస్ వాహనం జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో ప్రథమ స్థానం పొంది రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక చేయబడింది.



## ప్రజా పాలన విజయోత్సవాల్లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**మెదక్ జిల్లా బ్యూరో/ కొల్చారం డిసెంబర్ 1 (జనం సాక్షి):**

కొల్చారం మండలంలోని అన్ని ప్రాథమికొన్నత మరియు ఉన్నత, కేజీబీవీ, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా పునరుత్పాదక శక్తి వనరులు అనే అంశంపై ఆదివారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన సిహెచ్ వైష్ణవి మొదటి బహుమతి, చిన్నఘంపూర్ జడ్పీ హైస్కూల్ కు చెందిన బి పవిత్ర ద్వితీయ బహుమతి, కొల్చారం జెపి హైస్కూల్ కు చెందిన అక్షయ్ కుమార్ తృతీయ బహుమతులను గెలుపొందారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సత్యనారాయణ రావు ,మండల వనరుల సిబ్బంది సంపత్, రాజ శేఖర్, శ్రీనివాస్ మరియు అయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సమాజ సేవతోనే..సంతృప్తి

**ఉచిత వైద్య శిబిరానికి అపూర్వ స్పందన**

**ఎస్బిఐ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శంకర్**



**గజ్వేల్, డిసెంబర్,1 (జనంసాక్షి):**

సమాజ సేవతోనే ఆత్మసంతృప్తిని ఇస్తుందని ఎస్బిఐ జీఎం ప్రకాష్ చంద్ర భరోర్ తెలిపారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఆర్అండ్ఆర్ కాలనీలో ఆదివారం ఎస్బిఐ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శంకర్ జనరల్ సెక్రెటరీ ఆంజనేయ ప్రసాద్, సెక్రటరీ జనరల్ కృష్ణంరాజు, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ నర్ర సంతోష్ చందర్ యాదవ్ ల ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ ప్రకాష్ చంద్ర బారోర్ మాట్లాడుతూ..ఎంత పెద్ద ఉద్యోగం చేసిన సమాజ సేవ చేస్తేనే ఆత్మ సంతృప్తి చెందుతుందని , నిరంతర పోటీ జీవితంలో పడి ఆరోగ్యాలను మరచిపోతున్నాం ఎంత డబ్బు ఉన్న సరైన ఆరోగ్యం ఉంటేనే ముందుకు సాగడం జరుగుతుందని ప్రజల మెరుగైన ఆరోగ్యం కోసం బసవ తారకం, అపోలో కార్పొరేట్ ఆసుపత్రుల ద్వారా ఉచిత అరోగ్య శిబిరం నిర్వహించాం ఈ క్యాంపులో ఆర్అండ్ఆర్ కాలనీ గజ్వేల్ కి సంబంధించిన దాదాపు 500 మంది సాధారణ వైద్యంతోపాటు బీపీ షుగర్, క్యాన్సర్, కార్డియాలజీ టెస్టు, కంటి ఆసుపత్రి సేవలు ఉపయోగించుకున్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన 40 మంది పాఠశాల విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. పాఠశాల విద్యార్థినిలు ప్రదర్శించిన లంబాడ నృత్య ప్రదర్శనకు బహుమతి ప్రదానం చేశారు. సొంత ఊరిలో వైద్య శిబిరం నిర్వహణపై ఏవో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ సంతోష్‌ని అభినందించారు. మల్లన్న సాగర్ భూ నిర్వాసితుల త్యాగం వెలకట్టలేదని సందర్భంగా గుర్తుకు చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత అధికారులు జనరల్ మేనేజర్ ప్రకాష్ భారోర్, డిజీఎం జితేంద్ర కుమార్, డీజీఎం (బివో) వివేక్ చంద్ర జైస్వాల్, రీజినల్ మేనేజర్లు అరుణ జ్యోతి , వెంకటేశ్వర్లు, ఏజీఎంలు రాజ్ కిరణ్ రమణ చీఫ్ మేనేజర్లు మైపాల్ కృష్ణారెడ్డి బ్యాంక్ అధికారులు, డాక్టర్లు పాల్గొన్నారు..

# సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి హఠాన్మరణం

**సంగారెడ్డి, డిసెంబర్ 01 (జనంసాక్షి) :**

సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ ఎన్. బాల మల్లేష్ హఠాన్మరణం చెందారు. సిపిఐ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్ సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ బాల మల్లేష్ భౌతిక కాయానికి నివాళులర్పించి సంతాపాన్ని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన సిపిఐ సంగారెడ్డి జిల్లా నాయకులు. సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్దుం భవన్ రెడ్ గార్డుగా పనిచేసి అంచలంచలుగా రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎదిగినాడు. పార్టీలో ఏఐఎస్ఎఫ్ నాయకుడుగా ఆ తర్వాత పార్టీలో వివిధ పదవుల నుండి జీవితం మొత్తాన్ని పార్టీకి అంకిత భావంతో పనిచేశాడు. ఆయన మామ ఏఆర్ దేవరాజ్ పార్టీలో రాష్ట్ర నాయకుడిగా పని చేశాడు. రంగారెడ్డి జిల్లాలో పార్టీకి కొంత సంక్షోభం వచ్చిన కాలంలో జిల్లా పార్టీని నిలబెట్టడానికి తక్కువ వయసులోనే కృషి చేశాడు. పార్టీలో ఏ పని అప్పజెప్పినా వీర సైనికుడిగా పనిని స్వీకరించి పూర్తి చేసేవాడు. ఇటీవలనే సిపిఐ జాతీయ సమితి సభ్యులుగా ఎన్నికయ్యారు. హనుమకొండలో జరిగిన రాష్ట్ర నిర్మాణ సమితి సమావేశంలో సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. బి కే ఏం యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, బీసీ హక్కుల సాధన సమితికి ప్రధాన కార్యదర్శిగా బాల మల్లేష్ పనిచేస్తున్నాడు. అన్ని వామపక్ష పార్టీలను, మేధావులను, సామాజిక కార్యకర్తలను సమన్వయం చేసే విషయంలో



అలుపెరగకుండా అందరి తలలో నాలుకలాగా ఉండేవాడు. మేడ్చల్ జిల్లా, వికారాబాద్ జిల్లాలకు పార్టీ నుండి నిర్మాణ బాధ్యుడిగా కూడా ఉన్నాడు. ఖమ్మం జిల్లా పార్టీ కార్యదర్శి పోటు ప్రసాదు అంతిమయాత్రలో ఆరోగ్యం బాగోలేదు అంటూనే పాల్గొన్నాడు. బాల మల్లేష్ మృతికి సిపిఐ రాష్ట్ర సమితికి తీరని లోటు. ఆయన మృతికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి మహబూబ్ ఖాన్ వినోద జిల్లా నాయకులు సాదిక్ అలీ తదితరులు పాల్గొని కామ్రేడ్ ఎన్. బాలమల్లేష్ కు జోహార్లు తెలిపారు.



## కాంగ్రెస్ పాలనలో అస్తవ్యస్తంగా తయారైన గురుకులాలు

**సిద్దిపేట టౌన్ డిసెంబర్ 01 (జనంసాక్షి)**

గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా ఆదివారం సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గురుకుల పాఠశాలను బీఆర్ఎస్వీ నాయకులు సందర్శించారు. ఈ మేరకు గురుకుల పాఠశాలలోని కిచెన్, హాస్టల్ పరిసర ప్రాంతాలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ ఎంతో దృఢ సంకల్పంతో రాష్ట్రవ్యాప్తంగా 1023 గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యార్థులకు ఎన్నో సౌకర్యాలు కల్పించారన్నారు. ఒక్కో విద్యార్థిపై సుమారు లక్ష ఇరవై ఐదు వేల రూపాయలను ఖర్చు పెట్టారని గుర్తు చేశారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సుమారు రాష్ట్రవ్యాప్తంగా 48 మంది విద్యార్థులు చనిపోవడం చాలా బాధాకరమన్నారు ఇందులో భాగంగానే గురుకుల బాట కార్యక్రమం చేపట్టినట్లు వారు తెలిపారు. గురుకులాల్లో అనేక సమస్యలు ఉన్నాయని విద్యార్థులకు సరిగా భోజనం అందడం లేదని, అదేవిధంగా తరగతులకు సరిపడా ఉపాధ్యాయులు కూడా లేరన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి విద్యావ్యవస్థను పటిష్టం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట నియోజకవర్గం అధ్యక్షులు గరవల్లి మహిపాల్ గౌడ్, గుజ్జ రాజు, బండి శ్రీకాంత్, కోడెల నరేష్, బాను చందర్, గొల్లపల్లి రాజశేఖర్, జానకి చందు, గణపురం సాయి.తదితరులు పాల్గొన్నారు

## గడ్డి మందు సేవించి వ్యక్తి మృతి

**శివ్వంపేట, డిసెంబర్ 1 (జనంసాక్షి):**

గడ్డి మందు సేవించి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన శివ్వంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం తాళ్లపల్లి తండాకు చెందిన ధనవత్ మోతిలాల్ (35) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తాడు. కొద్ది రోజుల నుండి బయట తిరుగుడులకు అలవాటై పడి పనిచేయకుండా అప్పులు చేసి



మద్యానికి బానిసై అప్పుల వాళ్లు డబ్బులు అడగడం వల్ల ఇంట్లో సమస్యలు ఎక్కువ కావడంతో ఈ నెల 1న ఉదయం 6 గంటలకు పొలం దగ్గరికి వెళ్లి గడ్డి మందు తాగాడు అతని భార్య పొలం దగ్గరికి వెళ్లి చూసేసరికి కింద పడిపోయి కొట్టుకుంటున్నాడు. చికిత్స నిమిత్తం అతడిని నర్సాపూర్ ప్రభుత్వ దావఖన తరలించగా డాక్టర్లు చూసి చనిపోయినట్లు గుర్తించారు. మృతుని భార్య అనిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మధుకర్ రెడ్డి తెలిపారు.

# కామ్రేడ్ బాల మల్లేష్ మృతి సీపీఐకి తీరని లోటు

- సీపీఐ సిద్ధిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్
- నివాళులర్పించిన చేర్యాల సీపీఐ నాయకులు



**చేర్యాల డిసెంబర్ 01 (జనంసాక్షి):** భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ నక్క బాల మల్లేష్ (58) గుండెపోటుతో మృతి చెందడం ప్రజా ఉద్యమాలకు, సిపిఐ పార్టీకి తీరని లోటు అని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. ఆదివారం హైదరాబాద్ లోని మగ్దుం భవన్ సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో పార్థివదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచి బాల మల్లేష్ అలుపెరుగని పోరాటాలు చేశారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా అంచెలంచెలుగా ఎదిగి ఆయన ఎన్నో బాధ్యతలు నిర్వర్తించి సిపిఐ పార్టీకి సేవలందించారని గుర్తు చేశారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అలు పెరుగని పోరాటాలు చేశారని, గూడు లేని నిరుపేదలందరికీ సొంత గూడు కల్పించేందుకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో పేదల ఇళ్ల స్థలాల కోసం భూ పోరాటాలు నిర్వహించి, వేలాదిమంది నిరుపేదలకు పట్టాలు ఇప్పించిన ఘనత కామ్రేడ్ బాల మల్లేష్ కే దక్కిందన్నారు. ఆయన మృతి జీర్ణించుకోలేనిదని, ప్రజా సమస్యల పరిష్కారమే తన లక్ష్యంగా జీవించిన బాల మల్లేష్ భౌతికంగా మనందరినీ వీడి దివికేగినసిన పేద ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం పనిచేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, జంగిలి యాదగిరి, వలబోజు నర్సింహా చారి, కత్తుల భాస్కర్ రెడ్డి, రామగళ్ల నరేష్, రాములు, రాజు, తదితరులు పాల్గొన్నారు.



## కోటి రుద్రాక్షలతో ఊరేగింపు కార్యక్రమం

**సంగారెడ్డి, డిసెంబర్ 01 (జనం సాక్షి) :** సంగారెడ్డి పట్టణం ఫసల్వాది గ్రామంలోని శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీమహేశ్వర శర్మ సిద్ధాంతి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోతిరెడ్డిపల్లి చౌరస్తా నుండి ఫసల్వాదిలోని 'శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠం' వరకు కోటి రుద్రాక్షలతో ఊరేగింపు కార్యక్రమం డిసెంబర్ 2వ తేదీన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోతిరెడ్డిపల్లి చౌరస్తా వద్ద సాయంత్రం 5:30 గంటలకు రుద్రాక్ష స్వాగతోత్సవ శోభాయాత్ర ప్రారంభం అవుతుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిద్ధాంతి కోరారు.



## పోలీసు కృష్ణయ్య 15వ వర్ధంతి

**సంగారెడ్డి, డిసెంబర్ 01 (జనంసాక్షి) :** అమరవీరుడు పోలీసు కృష్ణయ్య 15వ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక సంగారెడ్డి ఐబి నందు అమరవీరుల స్థూపానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయిభాష. అనంతరం సాయి భాష మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన మలిదశ ఉద్యమం తొలి అమరుడు పోలీసు కృష్ణయ్య అని కొనియాడారు. అమరవీరుడు పోలీసు కృష్ణయ్య 15వ వర్ధంతి సందర్భంగా డిసెంబర్ ఒకటి 2024 ఆదివారం నాడు బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయి బాషా ఆధ్వర్యంలో పోలీసు కృష్ణయ్య ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్నం మాణిక్యం ఫౌండేషన్ సభ్యులు మరియు విద్యార్థులు విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొని పోలీసు కృష్ణయ్యకు ఘనంగా నివాళులర్పించారు.

# కేతకీలో భక్తుల పూజలు

### ఆలయంలో అడిషనల్ ఎస్పీ పూజలు

**ఝరాసంగం, డిసెంబర్ 01 (జనం సాక్షి):** దక్షిణ కాశీగా ప్రసిద్ధి గాంచిన శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం చివరి ఆదివారం అమావాస్య సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కర్ణాటక, మహారాష్ట్ర లతో పాటు జిల్లా నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఉదయం అమృత గుండంలో స్నానాలు ఆచరించి స్వామి వారి దర్శనం కోసం క్యూ లో నిల్చొని దర్శించుకున్నారు. ఆలయ ఆవరణలో గల మండపంలో భక్తులు ప్రత్యేక అభిషేక కార్యక్రమాలను చేపట్టారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు, సిబ్బంది, స్థానిక ఎస్ఐ ప్రత్యేక చర్యలు చేపట్టారు.



### ఆలయంలో అడిషనల్ ఎస్పీ పూజలు

కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం అమావాస్య సందర్భంగా సంగారెడ్డి జిల్లా అడిషనల్ ఎస్పీ సంజీవ రావు కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు వారిచే అభిషేక కార్యక్రమాలను చేశారు. ఆలయ అధికారులు శాలువ, పూల మాలలతో ఘనంగా సన్మానించారు.ఆయన వెంటా స్థానిక ఎస్ఐ నరేష్ బందోబస్తును ఏర్పాటుచేశారు.

# ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఎంపీ ఈటలకు వినతి



తెలంగాణ హెల్త్ కేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి

**చేర్యాల డిసెంబర్ 01 (జనంసాక్షి) :** తెలంగాణ వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వం ఆసుపత్రులలో హెల్త్ కేర్ మరియు హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ చదివిన అభ్యర్థులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని కోరుతూ పార్లమెంట్ లో చర్చించాలని తెలంగాణ హెల్త్ కేర్ మరియు హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ఆదివారం ఎంపీ ఈటెల రాజేందర్‌ను వారి నివాసంలో కలిసి వినతిపత్రం అందించారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ హెల్త్ కేర్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ విద్య అభ్యసించిన వారందరికీ అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఉద్యోగావకాశాలు కల్పించాలని కోరుతూ ఎంపీ ఈటెల రాజేందర్ కు వినతిపత్రం సమర్పించగా వారుసానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు. పార్లమెంట్‌లో ఈ అంశంపై చర్చించడంతో పాటు కేంద్ర వైద్యరోగ్య శాఖ మంత్రి వద్దకు ఈ విషయాన్ని తీసుకెళ్తానన్నారని తెలిపారు. అదేవిధంగా తెలంగాణ వైద్యరోగ్య శాఖ మంత్రి కూడా ఇట్టి విషయంపై స్పందించాలని డిమాండ్ చేశారు. ఏఐఐఎం బీబీనగర్‌లో స్థానికంగా ఈ కోర్స్ చదివిన వారికి కూడా హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్లో ఉద్యోగ అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డితో పాటు ఆనంద్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## హామీలపై చార్జిషీట్ విడుదల చేసిన బిజెపి నాయకులు

**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 1 (జనంసాక్షి):** ప్రజలను మభ్య పెట్టడంలో కాంగ్రెస్, పదేళ్లలో బిఆర్ఎస్ నర్సాపూర్ నియోజకవర్గాన్ని పట్టించుకోలేదని..దొందూ..దొందేనని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీధర్ యాదవ్ అన్నారు. మెదక్ జిల్లా నర్సాపూర్లో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో 2023 శాసనసభ ఎన్నికల్లో భాగంగా నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి,నర్సాపూర్ నియోజకవర్గానికి ఇచ్చిన హామీలు మరియు శాసన సభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలు పై చార్జిషీట్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీధర్ యాదవ్, మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి కౌన్సిలర్ గోడ రాజేందర్, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్న రమేష్ గౌడ్, సంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు రాజ్ మల్లారెడ్డి ,హత్నూర మండల అధ్యక్షులు నాగ ప్రభు గౌడ్, కౌడిపల్లి మండల అధ్యక్షులు రాకేష్, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు చంద్రయ్య, నర్సాపూర్ పట్టణ ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు సేవించి వ్యక్తి మృతి

**మునిపల్లి,డిసెంబర్ 1(జనం సాక్షి ):** మునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని తాటిపల్లిలో పురుగుల మందు సేవించి వ్యక్తి మృతి చెందినట్లు ఏఎస్ ఐ యేసయ్య కథనం ప్రకారం తాటిపల్లికి చెందిన కోఫూరి పెంటాగౌడ్ (55) తన భార్య గత మూడు సంవత్సరాల క్రితం మృతి చెందింది. అప్పటినుంచి గ్రామంలోని మద్యం దుకాణం ముందు బజ్జీలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నాడు.గత నెల 29 బజ్జీలు అమ్మిన డబ్బులతో మద్యం సేవించాడు.అదే రోజు గ్రామ శివారులోని లక్ష్మారెడ్డి పొలం వద్ద పురుగుల మందు తగినట్టు తన కుమారుడు అనిల్ గౌడ్‌కు ఫోన్ చేశాడు. గ్రామస్తులతో కలిసి అతడిని చికిత్స నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం నాడు మృతి చెందినట్లు ఏఎస్ఐ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.





## పునరుత్పాదక శక్తి వనరులపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**శివ్వంపేట డిసెంబర్ 1 (జనంసాక్షి):**

ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా జిల్లా విద్యాశాఖ ఆదేశానుసారం పునరుత్పాదక శక్తి వనరులపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు స్థానిక కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఆదివారం నిర్వహించారు. ఈ వ్యాసరచన పోటీలకు మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల నుంచి 19 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి బుచ్చా నాయక్ బహుమతులు ప్రధానం చేసి అభినందించారు. ఈ వ్యాసరచన పోటీల్లో మండల కేంద్రమైన శివంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెందిన రేవతి ప్రథమ బహుమానం, శ్రీవల్లి ద్వితీయ బహుమానం పెద్దగొట్టిముక్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నికిత కేజీబీవీ గూడూరు తృతీయ బహుమానాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ప్రత్యేక అధికారి మంజుల, సిబ్బంది రాధిక, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## అత్యంత కృరంగా మహిళ హత్య..ఆపై దహనం

**హత్నూర, డిసెంబర్ 01 (జనం సాక్షి)**

నరరూప రాక్షసులు ఓ గుర్తుతెలియని మహిళ(30)ను అతి కిరాతకంగా హతమార్చి ఆపై పెట్రోలు పోసి నిప్పంటించి దహనం చేసిన భయానక సంఘటన హత్నూర పోలీస్ స్టేషన్ పరిధిలోని నస్తీపూర్ గ్రామ శివారులో ఆదివారం ఉదయం వెలుగుచూసింది. సమాచారం అందుకున్న జిన్నారం సిఐ మోహినొద్దీన్, ఎస్ఐ సుభాష్ పోలీస్ సిబ్బందితో హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని హత్యోదంతాన్ని పరిశీలించారు.శవంపై కాలిపోయిన ఆకుపచ్చ చీర ముక్క,కాళ్ళకు వెండి కడియాలు,చెవులకు కమ్మలు ఆనవాళ్లుగా ఉన్నాయి.హంతకులు శనివారం అర్ధరాత్రి మహిళను ముందుగా హత్య చేసి శవంపై పెట్రోలు పోసి తగులబెట్టారని పోలీసులు తెలిపారు.హత్యకు గురైన మహిళ ఎవరనేది ఇంకా తెలియాల్సి ఉందని వారు చెప్పారు.మృతదేహాన్ని నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీలో భద్రపరిచినట్లు పోలీసులు తెలిపారు.శవం ఆచూకీ తెలిసిన వారు వెంటనే సిఐ-8712656730,ఎస్ఐ-8712656752, 8712661845 నెంబర్లకు సమాచారం ఇవ్వవలిసిందిగా పోలీసులు పేర్కొన్నారు.




## తూప్రాన్ గీతా స్కూల్ విద్యార్థినికి జిల్లా స్థాయి మొదటి బహుమతి

**తూప్రాన్ డిసెంబర్ 1( జనం సాక్షి):**

మెదక్ జిల్లా స్థాయి సైన్స్ ఫేర్ లో భాగంగా తూప్రాన్ గీతా విద్యార్థిని అఫిఫా ఫాతిమా ( ఎనిమిదవ తరగతి) మొదటి బహుమతి సాధించింది. గణితం విభాగంలో "స్వరూప త్రిభుజాలతో ఎత్తులు కొలవడం" అనే అంశంలో అద్భుత ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సిహెచ్ వెంకటకృష్ణారావు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పి.రామాంజనేయులు, చైర్ పర్సన్ పి.ఉష, డైరెక్టర్లు రాఘవేందర్ గౌడ్,నారాయణ గుప్త, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ప్రేంరాజ్ ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

# గురుకులాలపై శవరాజకీయం చేస్తున్న బిఆర్ఎస్

**మండిపడ్డ కాంగ్రెస్ ఇంచార్జి పూజల హరికృష్ణ**

**సిద్దిపేట బ్యూరో డిసెంబర్ 01(జనంసాక్షి)**

సిద్దిపేట క్యాంపు క్యాంపు కార్యాలయం విలేకరుల సమావేశంలో సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు అధికారం పోయిందన్న బాధతో ప్రజల్లోకి ఏ అంశాలతో వెళ్లాలో తెలియక చిన్నపిల్లల మరణం పై కూడా బిఆర్ ఎస్ పార్టీ రాజకీయం చేయడం వారి క్రూర పూరిత మనస్తత్వానికి నిరూపణని, వారి రాజకీయ లబ్ధి కోసం, రాజకీయ మనుగడ కోసం శవాల మీద రాజకీయాలకు ఒడి కట్టడం దారుణమని అన్నారు. వాంకిడి ఆశ్రమ పాఠశాల విద్యార్థిని శైలజ చనిపోవడం చాలా బాధాకరమని ఆశ్రమ పాఠశాలలో ఆహార




కలుషితంతో పలువురు అమ్మాయిలకు సమస్య తలెత్తగానే హుటా హుటిన ఆస్పత్రుల కు తరలించి ప్రభుత్వము తరపున చికిత్స అందించడం జరిగిందన్నారు. భాద్యులైనా ప్రిన్సిపాల్ తో నలుగురు సిబ్బంది ని కూడా సస్పెండ్ చేయడం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని ప్రజా ప్రభుత్వం అని విద్యకు వైద్యంనకు మొదటి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గురుకుల పాఠశాలలో విద్య, వైద్యం భోజనం అన్ని సక్రమంగా అందేలా ప్రభుత్వము చొరవ తీసుకుంటుందని అన్నారు ఈ సమావేశం లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొమ్మల యాదగిరి, కాలీముద్దీన్, వాహిద్ ఖాన్. దాస అంజన్న జిల్లా అధికార ప్రతినిధి బుచ్చి రెడ్డి, గోపి కృష్ణ జిల్లా మహిళ అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు షాబుద్దీన్. మున్నా, జిల్లా ఉపాధ్యక్షులు మంద పాండు, వెంకట్ రెడ్డి. గయసూద్దీన్, కొంగ సాంబమూర్తి, కొత్త మహిపాల్ రెడ్డి, వాహబ్ ఎర్ర మహేందర్, అర్షద్ బాబూ ఏరాబోలు రాజి రెడ్డి, వనజ జనార్ధన్ రెడ్డి అజమాత్, చోట అజమాత్ రాజు కవిత తదితరులు పాల్గొన్నారు.

# కోరిన కోరికలు తీర్చే అమ్మ లలిత పరమేశ్వరి

**దేవి ఉపాసకులు సోమయాజులు రవీంద్ర శర్మ**

**తూప్రాన్ డిసెంబర్ 1 (జనం సాక్షి):**

భక్తిశ్రద్ధలతో లలిత పరమేశ్వరి అమ్మవారిని పూజించి కోరిన కోరికలు కోరితే తప్పకుండా తీరుస్తుందని దేవీ ఉపాసకులు లలిత పరమేశ్వరి దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షుడు సహస్ర యజ్ఞ యాగ కర్త సోమయాజుల రవీంద్ర శర్మ తెలిపారు. మండలంలోని వెంకటాపూర్ శివారులో లలితా పరమేశ్వరీ దేవీ ఆలయంలో ఆదివారం రోజు కార్తీక అమావాస్య సందర్భంగా సహస్ర లింగార్చన, లక్ష బిల్వార్చన, లక్ష దీపోత్సవం, 1089 వ చండీయాగం, అమ్మవారి ఆశీస్సులతో జన్మించిన చిన్నారులకు తులాభారం, 2025 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఆయన పాల్గొని ప్రసంగించారు. లలితా పరమేశ్వరి అమ్మవారు కోరిన కోరికలు తీర్చే అమ్మవారిగా పేరుందని అలా కోరిన తీర్చడంతో భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని కొలుస్తున్నారని అన్నారు లలిత పరమేశ్వరి దేవాలయంలో సహస్రలు ఇంకా అర్చన లక్ష బీరువా అర్చన10 89వ చండీయాగం లక్షదీప్ ఉత్సవం కార్యక్రమాలను ఆలయ వ్యవస్థాపకులు సోమయాజుల రవీంద్ర శర్మ ఆధ్వర్యంలో నిర్వహించగా 2025 సంవత్సరం క్యాలెండర్‌ను



ఆవిష్కరించారు. అమ్మవారి ఆశీస్సులతో జన్మించిన చిన్నారులకు తులభార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వచ్చిన భక్తులకు తీర్థప్రసాదంతో పాటు అన్నప్రసాదాన్ని అందజేశారు.

## శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో ఘనంగా పూజలు




**సదాశివాపేట డిసెంబర్ 01 (జనం సాక్షి)**

కార్తీక మాసం చివరి రోజైనా ఆదివారం అమావాస్య సందర్భంగా సదాశివపేటలోని శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి బసవరాజు స్వామి ఆధ్వర్యంలో పదవ తరగతి పూర్వ విద్యార్థుల మిత్రబృందం చేత భక్త వత్సలుడు విభూతిదారుడైన ఆ బ్రమరాంబ మల్లికార్జున స్వామికి విశేషంగా అభిషేకాలు పూజలు నిర్వహించారు. అనంతరం మిత్ర బృందం దంపతులు, భక్తులు అంతా కలిసి కార్తిక దీపోత్సవం విశేషంగా నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదములు అన్న ప్రసాదము ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గంట శివయ్య, తుమ్మల పల్లి పృథ్వీరాజ్, శంకర్ ,వీరేశం, రవి ,సంగమేశ్వర్, శ్రీశైలం, కృష్ణ ,కొనాపురం చంద్రశేఖర్, శ్రీనివాస్ రెడ్డి, కంది కృష్ణ, గందిగరాజు, శంకరప్ప, సదాశివపేట చౌకి మటమ్ వీరసైవ సమాజం అధ్యక్షుడు చీలమల్లన్న, శ్రీశైలం సార్, కౌన్సిలర్ విశ్వనాథం పాల్గొన్నారు.

## గుమ్మడిదలలో కెసిఆర్ చిత్రం ఉచిత ప్రదర్శన


**జిన్నారం డిసెంబర్ 1(జనంసాక్షి)**




పటాన్ చెరువు నియోజకవర్గం గుమ్మడిదల మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర సినిమా థియేటర్ హాల్లో ఇటీవల విడుదలైన తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు చిత్రాన్ని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ములు గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సినిమా హాల్లో డిసెంబర్ నెల రెండు తారీకు నుండి నాలుగు తారీకు వరకు మండలంలోని ప్రజలకు ఉచితంగా చూసే విధంగా ప్రదర్శిస్తున్నట్లుగా ఆదివారం నాడు ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గోవర్ధన్ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం సాధించడమే లక్ష్యంగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తెలంగాణ కోసం పోరాడిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అందించిన సంక్షేమ పాలన ఉద్యమ పోరాటమే ఈ చిత్రాన్ని రూపొందించారు అని ఆయన కొనియాడారు.

## ప్రభుత్వ తీరుకు నిరసిస్తూ..నేడు బైక్ ర్యాలీ..!

**న్యాల్ కల్, డిసెంబర్ 01,(జనం సాక్షి) :**



తెలంగాణ ప్రజానీకానికి ఆరు గ్యారెంటీల హామీలు చెప్పి ప్రభుత్వం మోసగించిందని, ప్రభుత్వ తీర్పు నిరసిస్తూ ఈ నెల 2న, సోమవారం బైక్ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు మండల భాజపా పార్టీ అధ్యక్షుడు ఓంకార్ యాదవ్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి పిలుపు మేరకు సోమవారం ఉదయం 9 గంటలకు న్యాల్ కల్ మీదుగా గంగ్వార్, రేజింతల్, బర్దిపూర్ గ్రామాల మీదుగా కోహిర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షురాలు హాజరుకానున్నారు. బైక్ ర్యాలీని విజయవంతం చేసేందుకు మండలంలోని భాజపా పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు తెలిపారు.

# గ్రీన్ ఎనర్జీపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి



## ఎంఈఓ విఠల్

**చిలప్ చేడ్ డిసెంబర్ 01 (జనంసాక్షి)**

పునరుత్పాదక శక్తి (గ్రీన్ ఎనర్జీ) గురించి విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఎంతగానో ఉందని చిలిపిచేడ్ ఎంఈఓ విఠల్ తెలిపారు. ఆదివారం నాడు ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా చిలప్ చేడ్ మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు పునరుత్పాదక శక్తి వనరులు అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పి విఠల్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ..పునరుత్పాదక శక్తి (లేదా గ్రీన్ ఎనర్జీ) అనేది పునరుత్పాదక సహజ వనరుల నుండి శక్తిగా ఉంటుందని, అది మానవ కాలపరిమితిలో తిరిగి నింపబడుతు ందని, అత్యంత విస్తృతంగా ఉపయోగించే పునరుత్పాదక శక్తి రకాలైన సౌర శక్తి, పవన శక్తి, జలశక్తి పై అవగాహన కల్పించాలని తెలిపారు. కొన్ని దేశాల్లో బయోఎనర్జీ, జియోథర్మల్ పవర్ కూడా ముఖ్యమైనవిగా ఉన్నాయన్నారు. కొంతమంది అణుశక్తిని పునరుత్పాదక శక్తి వనరుగా కూడా పరిగణిస్తారని,ఈ వనరులను అవసరమైన మేరకు ఉపయోగిస్తూ.. ప్రగతి సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా వ్యాసరచన పోటీలో ప్రథమ బహుమతి సాధించిన సోమక్కపేట జడ్పిహెచ్ఎస్ విద్యార్థిని ఎ నిహారిక, ద్వితీయ బహుమతి సాధించిన ఆర్ హారికలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ వర్ధంతి వేడుకలు



**బెజ్జంకి,డిసెంబర్ 01 (జనం సాక్షి):**

మండల కేంద్రంలో ఆదివారం అంబేద్కర్ చౌరస్తా ఆవరణలో రావుల మొండయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో ముదిరాజుల ముద్దుబిడ్డ మలిదశ ఉద్యమకారుడు తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య వర్ధంతి వేడుకలను ముదిరాజ్ బాంధవ్యులు ఘనంగా నిర్వహించారు. పోలీస్ కిష్టన్న చిత్రపటానికి పూలమాలలు వేస్తూ జోహార్ పోలీస్ కిష్టన్న జోహార్ జోహార్ అంటూ నినాదాలు చేస్తూ స్మరించుకున్నారు.నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చేటందుకు పోలీస్ కిష్టన్న తన ప్రాణాన్నే తృణప్రాయంగా తెలంగాణ ఉద్యమం కోసం త్యాగం చేసారని వారి త్యాగం మర్చిపోలేనిదని అన్నారు. ఇప్పుడు తెలంగాణ సాధించుకున్నందుకు గర్వంగా ఉన్న అమరులు చేసిన త్యాగాలను మరవకూడదని మొండయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ జిల్లా నాయకులు కొరివి తిరుపతి ముదిరాజ్, మండల ముదిరాజ్ అధ్యక్షులు అక్కరవేణి పోచయ్య ముదిరాజ్, దేవనబోయిన సంతోష్, మండల టౌన్ అధ్యక్షులు రావుల కనకయ్య ముదిరాజ్, కోడూరు రాజయ్య, యూత్ అధ్యక్షులు రావుల ప్రశాంత్, మాజీ డైరెక్టర్ రావుల మహేష్, జెట్టి అర్జున్, కొలవేని సదానందం, దేవనబోయిన సంపత్, జంగా మల్లేశం, బర్ల పెద్ద రాజయ్య, అట్లా యాదగిరి, ఎరవెల్లి శ్రీనివాస్, రావుల రాజు ముదిరాజ్ మరియు ముదిరాజ్ కుల బాంధవులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మాలల సింహ గర్జనకు భారీగా తరలిన చిలప్ చేడ్ శ్రేణులు


**చిలప్ చేడ్ డిసెంబర్ 01 (జనంసాక్షి)**




హలో మాల చలో హైదరాబాద్ అంటూ కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు సానుకూలంగా తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా ఆదివారం నాడు హైదరాబాద్లోని పరేడ్ గ్రౌండ్లో నిర్వహించే మాలల సింహగర్జనకు చిలప్ చేడ్ మండలం నుండి మాలమహానాడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హలో మాల ఛలో హైదరాబాద్ మాలల సింహ గర్జన సమావేశాన్ని విజయవంతం చేయడానికి మండల పరిధిలోని నాయకులు భారీగా హైదరాబాద్కు తరలివెళ్లారు. చిలప్ చేడ్ మండల మాల మహానాడు అధ్యక్షులు బేగరి బాల్ రాజ్ ఆధ్వర్యంలో మండలంలోని మాల సోదరులు 120 మందితో పరేడ్ గ్రౌండ్లో ఏర్పాటుచేసిన సభకు బయలుదేరి వెళ్లారు. ఎబిసిడి వర్గీకరణ చేయవద్దని నినదించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సుభాష్,నిరంజన్, ప్రధాన కార్యదర్శి సత్యం, ఆయా గ్రామాల అధ్యక్షులు కార్యదర్శులు మాల సోదరులు భారీగా బయలుదేరినారు.

# కన్నుల పండుగగా అయ్యప్ప స్వామి పడిపూజ

**శివ్వంపేట డిసెంబర్ 1 (జనంసాక్షి):**



కలియుగ ప్రత్యక్ష దైవం, హరిహరుల తనయుడు, అయ్యప్ప స్వామి మహా పడిపూజ మండల కేంద్రమైన శివ్వంపేట గ్రామానికి చెందిన కాంలేగారి శ్రీనివాస్ అయ్యప్ప స్వామి మాలాధారణ చేసిన కత్తి స్వామి నివాసంలో అయ్యప్ప మహా పడిపూజ ఆదివారం కన్నుల పండుగ జరిగింది. ఈ పడిపూజలో భాగంగా మొదటగా గణపతి పూజ, సుబ్రహ్మణ్య స్వామి పూజ ఆ తదుపరి అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకం, పసుపు,కుంకుమ, చందన, భస్మ అభిషేకం, వివిధ పళ్ళ రసాల అభిషేకం, ఆ తదుపరి పడి పాటతో పడిపూజ చేపట్టారు. అనంతరం మంగళహారతి మంత్రపుష్పాలు పాటించారు. ఈ పూజాదికాలల్లో శివ్వంపేట సన్నిధానికి చెందిన స్వాములు, వారి యొక్క బృందంతో కలిసి అయ్యప్ప భక్తి సంకీర్తనలు ఆలపించారు. చివరగా పడిపూజ హాజరైన అయ్యప్ప స్వామి భక్తులకు, మాలదరణ స్వాములకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు కంటాల నాగయ్య గుప్తా, తాట్టిపల్లి శ్యాంసుందర్ గుప్తా, వజ్జ శ్రీనివాస్, వజ్జ సత్యనారాయణ, ఇసుగారి రమేష్, వజ్జరాజు, వజ్జ రమేష్, పంబల సందీప్, వజ్జ హరీష్, వజ్జ ప్రవీణ్, ఇసుగారి వంశీ, అజయ్, మంబాపూర్ శీను, కొత్త కుమ్మరి ప్రకాష్, కొత్త కుమ్మరి ప్రవీణ్, రేవంత్, జోగని నవీన్, వంజరి సాయి, వీ. సాయి, సాయి, బాలు, సురేష్ లతోపాటు సాధారణ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రార్థించే పెదవుల కన్నా..సహాయం చేసే చేతులు మిన్న

## ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటున్న లీల గ్రూప్ చైర్మన్

**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబరు 1 (జనం సాక్షి):**

ప్రార్థించే పెదవుల కన్నా... సహాయం చేసే చేతులు మిన్న... అన్న చందముగా లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ ఆపదలో ఉన్న వారికి అన్నగా... కష్టాలు తీర్చే ఆపద్బాంధవునిగా తనకు చేతనైన సహాయం చేస్తున్నాడు. మెదక్ జిల్లా రామయంపేట్ మండల్ లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన దండుగుల పెద్ద రమేష్ గత వారం రోజుల క్రితం ఆర్థిక ఇబ్బందులతో మరణించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ ఆదివారం వారి కుటుంబాన్ని పరామర్శించి ఐదువేల రూపాయలు అందజేశారు. కోనాపూర్ చిన్న తండాకు చెందిన బుక్య పెంట్యా వారం రోజుల క్రితం మరణించగా వారి కుటుంబానికి 25 కిలోల బియ్యంతో పాటు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే ఝాన్సీ లింగాపూర్ గ్రామానికి చెందిన తాటి వెంకమ్మ అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశాడు. నిజాంపేట్ మండలం కల్వకుంట్ల గ్రామంలో బొజ్జ బుద్దయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, వారి కుటుంబాని పరామర్శించి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జి శ్రీనివాస్ నాయక్. తార్య నాయక్ చావాన్ రాజు నాయక్. జాట్రో కేవల నాయక్,మంగ్య నాయక్, బానప్ప గారి నర్సారెడ్డి, మానెగల రామకృష్ణయ్య, కోళ్ల సంతు, అంజిరెడ్డి తాటి స్వామి, దాసారం దుర్గయ్య, కిష్టయ్య, రమావత్ రాజు మాలావత్ బాబు గుగులోత్ జైల్ సింగ్ రామావత్ రవి శంకర్ రత్నగారి రాజేశ్వర్ రెడ్డి సాకలి తిరుపతి సాకలి మహేష్ సాకలి యాదమ్మ మ్యాదరి రాజు తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఫోటో వీడియో గ్రాఫర్ల జిల్లా కార్యవర్గ సమావేశం



## జిల్లా అధ్యక్షుడు సుప్పాల శ్రీనివాస్

**సదాశివపేట డిసెంబరు 01(జనం సాక్షి)**

జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు సుప్పాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక విద్యా భారతి పాఠశాలలో కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశంలో జిల్లాలోని మండల పిఎస్టిలు హాజరైనారు. ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలోని ఫోటో వీడియో గ్రాఫర్ కుటుంబ సభ్యులకు జిల్లాలోని పీఎస్టీలకు, అన్ని మండలాల పట్టణ పిఎస్టిలు రాష్ట్ర అసోసియేషన్ శాశ్వత సభ్యత్వ నమోదు గడువును అన్ని జిల్లాల, మండలాల పిఎస్టిల సభ్యుల కోరిక మేరకు ఈనెల 10 వరకు పొడిగించడం జరిగిందన్నారు. ఫోటో వీడియో గ్రాఫర్లు వివాహ శుభకార్యాలలో బిజీగా ఉండడం వలన పొడిగించమని కోరడం జరిగిందని అందరి కోరిక మేరకు సభ్యత్వ నమోదు గడువును పొడిగించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా కోశాధికారి ప్రభాకర్, జిల్లా సంయుక్త కార్యదర్శి మోహన్, కొండాపూర్ మండల అధ్యక్షులు శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్, కర్ణాకర్, మునిపల్లి మండల అధ్యక్షుడు వెంకట్ గౌడ్, పుల్కల్ మండల అధ్యక్షులు పుట్టి బాలరాజు, జిల్లా ముఖ్య సలహాదారుడు మంత్రి రాజేందర్, జహీరాబాద్ పట్టణ అధ్యక్షుడు రాజు, మునిపల్లి మండల ఫోటోగ్రాఫర్ మల్లేశం పాల్గొన్నారు.

# సింహగర్జనకు తరలివెళ్లిన మాలల

**మునిపల్లి డిసెంబర్ 01 (జనంసాక్షి)**

సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన మాలల సింహగర్జనకు మునిపల్లి మండలం నుంచి మాలలు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. మునిపల్లి మండలం నుంచి మాలల సింహగర్జనకు వందలాది మాల కుటుంబ సమేతంగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాలల ఆత్మగౌరవాణి చాటి చెప్పడం కోసం మాలల సింహగర్జన నిర్వహించడం జరిగిందన్నారు.



## స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి సత్తా చాటుతాం

మొదటి పేజీ తరువాయి..

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన పలువురు నాయకులు బీజేపీ పార్టీలో చేరినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో బూత్ కమిటీ అధ్యక్షుడు బాదగోని చిన్న వెంకటయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి బాదగోని రామకృష్ణ నాయకులు దోమకొండ కొండల్,ద్యారంగుల శ్రీను,వానరాశి రమేష్ ,లక్ష్మయ్య, యాదయ్య, వెంకటయ్య, అంజయ్య, ఎల్మనేటి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ జోరు..ప్రజలు బేజారు..!

### ఎక్సైజ్ అధికారులకు తెలిసే మద్యం దందా

మండలంలో ఎక్సైజ్ అధికారుల కనుసన్నాలోనే మద్యం దంద జరుగుతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలంలో బెల్ట్ షాపులు వెలిసిన ఎక్సైజ్ అధికారులు ఏం చేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. నెలనెల మామూలు తీసుకుంటున్నారని, అన్ని తెలిసి కూడా చర్యలు తీసుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలుఆరోపిస్తున్నారు. మరోవైపు మద్యం యజమానులు, బెల్ట్ దుకాణం నిర్వాహకులు, అధికారుల మధ్య ఒప్పందంతోనే దాందా కొనసాగుతున్నట్లు తెలుస్తున్నది. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు స్పందించి అక్రమ మద్యం, అధిక ధరలను నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.

## కడవేర్గు వంతెన నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

మొదటి పేజీ తరువాయి..

వెంటనే ఉన్నతాధికారులు పరిశీలించి నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ డివిజన్ నాయకుడు జంగిలి యాదగిరి, డివిజనల్ కమిటీ సభ్యులు కత్తుల భాస్కర్ రెడ్డి, ఎల్లయ్య, గుడిసె రాజు, పోతుగంటి మల్లయ్య, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మా పిల్లలని హాస్టల్లో చేర్పించింది రూంలు శుభ్రం చేయడానికా..?

మొదటి పేజీ తరువాయి..

గతంలో వార్డెన్ నర్సమ్మ పైన చాలా ఆరోపణలు ఉన్నాయి గతంలో ఉన్న జిల్లా అధికారి మామూళ్ల మత్తులో పడి హాస్టల్ ని పట్టించుకున్న పాపాన పోలేదు. గతంలో నర్సమ్మని బదిలీపై నర్సాపూర్ ఎస్సీ బాలికల వసతి గృహానికి బదిలీ చేశారు. అయినా అక్కడ విధులు నిర్వహించకుండా కౌడిపల్లి సమీకృత సంక్షేమ బాలికల వసతి గృహానికి డిప్టేషన్ లో బదిలీ చేశారు ఇక్కడున్న వార్డెన్ పద్మజ ఎస్సీ బాలికల వసతి గృహం నర్సాపూర్కి డిప్టేషన్గా బదిలీ చేశారు. మళ్లీ నరసమ్మ ఇక్కడికి బదిలీపై రావడంతో విద్యార్థినులు అంధకారంలో పడ్డారు. అయినా వారికి ప్రభుత్వం తరఫున రావాల్సిన జీతభత్యాలు రాగా విద్యార్థులకు పెట్టాల్సిన ఆహార పదార్థాల్లో నాణ్యత తగ్గిస్తూ డబ్బులు కాజేయడం ఏంటని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపణలు వ్యక్తం చేశారు. అసలే చలికాలం భయంకరంగా హాస్టల్ చుట్టూ పేరుకుపోయిన చెట్లను చూసి విద్యార్థుల తల్లిదండ్రులు శాఖయ్యారు చెట్ల పొదల్లోంచి ఏ సమయంలో విషాన్ని విధ జల్లే విషపురుగులు లోనికి వస్తాయోనని బిక్కు బిక్కు మంటూ భయాందోళనలో విద్యార్థులు. ప్లేట్లు శుభ్రం చేసే దగ్గర బండపై నీళ్ళు నిల్వ ఉండడం బండ పూర్తిగా పాకురు పట్టడం. బాత్రూం లోనికి వెళ్లే దారిలో పైనుండి నీళ్లు లీకేజ్ కావడం చూసి విద్యార్థుల తల్లిదండ్రులు అయోమయంలో పడ్డారు. హాస్టల్లో పిల్లలపై ఏమాత్రం శ్రద్ధ లేని ఈ వార్డెన్ నర్సమ్మను తక్షణమే బదిలీ చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు అన్నారు.

## పశు వైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలి

మొదటి పేజీ తరువాయి..

పశువులకు ఉపయోగపడే విధంగా నిపుణులైన అధ్యాపకులచే పరీక్షించి చికిత్సలు చేస్తామని తెలిపారు.కల్వకుర్తి ప్రాంతంలో ఎక్కువగా బాహ్య పరాన్న జీవుల బెడద ఎక్కువగా ఉంది దీని వలన పశువులు నీరసించి వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని అన్నారు. బాహ్య పరాన్న జీవులను నియంత్రించినట్లయితే పశువులలో ఉత్పత్తితో పాటు పునరుత్పత్తి సామర్థ్యాన్ని పెంచవచ్చని ఆయన సూచించారు.జిల్లా అధికారి డా" జివి రమేష్ మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గంలో ప్రతిరోజూ నాలుగు గ్రామాలలో పశు వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని అన్నారు.పశువైద్య శిబిరాల్లో 367 పశువులకు గర్భకోస వ్యాధులకు చికిత్స,72 పశువులకు ఇతర అనారోగ్య చికిత్సలు,రక్త పరీక్షలు,పేడ పరీక్షలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఇంచార్జీ డా రమణ,డా"కెసిఎస్ రెడ్డి,డా" రాజేష్,సిబ్బంది నాగరాజ్,శివ, శ్యామ్,పశు వైద్య కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు,విజయ డెయిరీ సిబ్బంది,అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన వ్యాసరచన పోటీలు

**మల్దకల్ డిసెంబరు 1 (జనంసాక్షి)**

తెలంగాణ విద్యాశాఖ సంచాలకులు ఆదేశాల మేరకు ప్రజా పాలన విజయోత్సవాలు భాగంగా ఆదివారం కేటీ దొడ్డి మండలం నందిన్నె జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాలలో జోగులాంబ గద్వాల జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో పునరుద్దీరింప దిగిన వనరుల మండల స్థాయి వ్యాసరచన పోటీలు వివిధ పాఠశాలల నుంచి6 ఆరవ తరగతి నుండి 10వ తరగతి చదివే విద్యార్థులకు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు ప్రథమ బహుమతి యు మధు జడ్పిహెచ్ఎస్



కొండాపూర్,రెండో బహుమతి హెచ్ ఈరమ్మ ఎంపీహెచ్ఎస్ కుచినెర్ల, మూడో బహుమతి సి అక్షయ జడ్పిహెచ్ఎస్ కొండాపూర్, గెలుపొందారు. గెలుపొందిన విద్యార్థులకు కేటి దొడ్డి మండల విద్యాధికారి కోయిల్ దిన్నె వెంకటేశ్వరరావు,నందిన్నె పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్ భాస్కర్ చేతులమీద ప్రశంస పత్రాలను బహుమతులను అందజేసి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు సిఆర్పిలు, ఎంవిఎఫ్ మండల కోఆర్డినేటర్ కిరణ్,ఎంవిఎఫ్ స్టాప్ విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎల్ఓసి చెక్కును పంపిణీ చేసిన జెడ్పి మాజీ చైర్ పర్సన్ సరితమ్మ

**మల్దకల్ డిసెంబర్ 1(జనంసాక్షి)**

గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సరితమ్మ క్యాంప్ కార్యాలయంలో ఆదివారం మల్దకల్ మండలం ఎల్కూర్ గ్రామానికి చెందిన మున్నెన్న ఆరోగ్య నిత్య వైద్య సేవలకై సిఎం సహాయ నిధి 60.000/- రూపాయల చెక్కును జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ,మున్సిపల్ చైర్మన్ బిఎస్.కేశవ్ తో కలిసి చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్వాల రాజశేఖరరెడ్డి,పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్, పెదొడ్డి రామకృష్ణ,ఎల్కూర్ తిమ్మప్ప,డిటిడిసి నర్సింహులు, ఆనంద్ గౌడ్, కుర్వ శ్రీనివాసులు, చింతలకుంట గోవర్ధన్,గోపాల్ వర్మ,జంగం శేఖరయ్య తదితరులు ఉన్నారు.



## అర్హత ఉన్న..'అందని రుణమాఫీ"..!

**న్యాల్ కల్, డిసెంబర్ 01, (జనం సాక్షి) :**

రైతు రుణమాఫీకి అవసరమైన అర్హతలు ఉన్నప్పటికిని పలువురి లబ్ధిదారులకు రుణమాఫీ వర్తించక పోవడం పట్ల మండలంలోని చీకుర్తి గ్రామానికి చెందిన పలువురు రైతులు వాపోయారు. వ్యవసాయ, బ్యాంకర్లు, తదితర అధికారుల తప్పిదమా.. ఇలా కారణం ఏమైనా నష్టపోయింది మాత్రం అర్హులైన రైతులే అని వాపోయారు. జిల్లా వ్యవసాయ, రెవెన్యూ అధికారులు దృష్టి సారించి అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ వర్తించేలా చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన రైతులు జనార్దన్ రెడ్డి, నజీర్ హైమద్, రామ్ కిషన్ రావు, తదితరులు కోరారు.



## మృతురాలి కుటుంబానికి మాజీ సర్పంచ్ ఆర్థిక సహాయం

**కల్వకుర్తి రూరల్ డిసెంబర్ 1(జనంసాక్షి):**

కల్వకుర్తి మండలంలోని జిల్లెల్ల గ్రామంలో దార సాయమ్మ అనారోగ్యంతో ఆదివారం మరణించింది. విషయం తెలుసుకున్న స్థానిక మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు మృతురాలి కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం తన వంతు మృతురాలి భర్త దార జంగయ్యకు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఆలయ కమిటీ ఛైర్మెన్ కొమ్మగోని రవిగౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మహేందర్, నాయకులు కుర్వ సంఘం అధ్యక్షుడు చిక్కొండ బీరయ్య, నాయకులు శ్యాంసుందర్ రెడ్డి, ఎముక శ్రీహరి,పెరుమాల్ల శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.



## మాలల సింహగర్జన సభకు వెళ్లిన నాయకులు

**మక్తల్ డిసెంబర్ 01 (జనంసాక్షి)**

సికింద్రాబాద్లోని పరెడ్ గ్రౌండ్లో జరిగే మాలల సింహ గర్జన సభకు పట్టణ కేంద్రం నుండి మాలలు అధిక సంఖ్యలో బయలుదేరి వెళ్లారు. వెళ్లిన వాళ్లలో మక్తల్ మహానాడు అధ్యక్షుడు బండారి బాలు, బండారి ఆనంద్, బండారి చెన్నప్ప, రవి బండారి ఉపేందర్, బండారి రవి, బండారి కొత్త మాల రాజు, బండారి కొత్త మాలే చెన్నప్ప, మహాదేవ్, బ్యాగరి వెంకటేష్ బ్యాగరి నరసింహ నిఖిల్ బైని, బైని వెంకటేష్, బసప్ప, నరసింహ, కొప్పుల ఉదయ్, అరవింద్, నాని బండారి తదితరులు వెళ్లారు